www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
బుధవారం
07-08-2024
సంపుటి : 01 । సంచిక : 95 । పేజీలు : 12 । వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

V3 NEWS



డా॥ కాచం సత్యనారాయణ
CMD

# ఆచార్యా.. తెలంగాణ నిను మరువదయ్యా!

తెలంగాణ స్వాప్నికుడు, సిద్ధాంతకర్త ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఉద్యమకారులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, అధికారులు, ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు.. తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని..తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాకా తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందని పలువురు జయశంకర్ చేసిన సేవలను కొనియాడారు. అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వినిపించారని గుర్తుచేశారు. తెలంగాణ సాధనకోసం చివరిదాకా పోరాటంచేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్.. రాష్ట్ర ఏర్పాటును చూడకుండానే కన్నుమూయడం బాధాకరమన్నారు.

పూర్తి వివరాలు 5లో..



ఆచార్య జయశంకర్.. అందుకో మా జోహార్

3

హైదరాబాద్ చైతన్యపురిలో ఆచార్య జయశంకర్‌కు నివాళులు అర్పిస్తున్న తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డా.కాచం సత్యనారాయణ తదితరులు.

## ఫిజీకి అండగా ఉంటాం

- దీవ్పదేశంలో రాష్ట్రపతి తొలిసారి పర్యటన
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఫిజీ దేశ అత్యున్నత పౌర పురస్కారం
- ఫిజీని బలమైన. సంపన్నమైన దేశంగా మార్చేందుకు భారత్ సహకారం



2

## కోర్టుపై ఒత్తిడి తేవొద్దు

- ప్రతి కేసును విచారిస్తాం
- మా స్థానంలో కూర్చోండి..
- ఎంత ఒత్తిడి ఉందో తెలుస్తుంది..!
- న్యాయవాదిపై 'సుప్రీం' సీజేఐ ఆగ్రహం..!



2

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



## చైనాతోనే పోటీ పడుదాం

### తెలంగాణ అంటేనే పెట్టుబడులకు గమ్యస్థానం

ఫ్యూచర్ సిటీ ఇండియాకు కొత్త చిరునామా

వ్యాపారాలకు సులభంగా కొత్త పారిశ్రామిక విధానం

అమెరికాలో రౌండ్ టేబుల్ సమావేశంలో పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి

**విశ్వంభర, న్యూయార్క్:**

తెలంగాణలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పరిశ్రమల అవసరాలు, అభిరుచికి అనుగుణంగా తమ ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తుందని ప్రకటించారు. అమెరికాలో ఉన్న వ్యాపార అవకాశాలన్నీ తెలంగాణలో ఉన్నాయని, చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగాలనేది తమ సంకల్పమని అన్నారు. తెలంగాణ అంటేనే వ్యాపారం.. తెలంగాణ అంటేనే పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తామని చెప్పారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను ఈ సందర్భంగా సీఎం వివరించారు. త్వరలోనే హైదరాబాద్లో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఇది భారత దేశపు

మిగతా2లో...



2

## హైదరాబాద్‌లో ఆర్సీసీఎం

అమెరికా వెలుపల తొలిసారి కంపెనీ ఏర్పాటు

తెలంగాణ ప్రభుత్వ సహకారంతో విస్తరణ

సీఈవో గౌరవ్ సూరి వెల్లడి

బిజీబిజీగా సీఎం రేవంత్ బృందం

అమెరికాలో మరికొన్ని సంస్థలతో ఒప్పందాలు

## నిశితంగా గమనిస్తున్నాం

### బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు

తమ దృష్టికొచ్చిందన్న విదేశాంగ మంత్రి జైశంకర్

జులైలోనే భారతీయ విద్యార్థులు తిరిగొచ్చారు

భారత దౌత్య కార్యాలయాలకు అవసరమైన భద్రత కల్పించాలి



**ఢిల్లీ:** బంగ్లాదేశ్లో నెలకొన్న సంక్షోభ పరిస్థితులను భారత్ నిశితంగా పరిశీలిస్తోందని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్న ఆయన.. అక్కడున్న భారతీయ విద్యార్థులు జులైలోనే స్వదేశానికి వచ్చేశారని చెప్పారు. ఢాకాలోని అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదించి వివరాలు

మిగతా2లో...



2

## అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం

పాస్‌బుక్ లేకపోయినా.. తెల్లకార్డు ద్వారా రుణమాఫీ

మూడు విడతల్లో కొనసాగనున్న ప్రక్రియ


రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

సచివాలయంలో మీడియా సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావు

## అద్వానీకి అస్వస్థత.. ఆస్పత్రిలో చేరిక

ఎయిమ్స్‌లో చికిత్స

ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు



**ఢిల్లీ:** బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్కే అద్వానీ అనారోగ్యానికి గురయ్యారు. మంగళవారం ఆయనను ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్చినట్లు సన్నిహిత

మిగతా2లో...

నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
| --- | --- |
| ₹ 75 | ₹ 97 |
| స్కిన్ | స్కిన్ లెస్ |
| ₹ 141 | ₹ 160 |

## ఐటీపై ఫోకస్ పెట్టాలి

తెలంగాణ లో ఐటీ ఎగుమతులు, ఉద్యోగాల క్షీణిత పై కేటీఆర్ ఆందోళన

రాష్ట్ర ఆర్థిక ప్రగతి పై ప్రభావం చూపుతుందని ఆవేదన

వెంటనే ప్రభుత్వం దృష్టిసారించి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాలని సూచన

**విశ్వంభర, హైదరాబాద్:**

తెలంగాణలో ఐటీ ఎగుమతులు, ఉద్యోగాలు క్షీణించటం పై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మాజీ మంత్రి కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది తో పోలిస్తే ఈ ఏడాది ఐటీ ఎగుమతులు, ఉద్యోగాల్లో క్షీణతకు సంబంధించిన గణంకాలను ఆయన ట్వీట్ చేశారు. 2022-23 సంవత్సరంలో తెలంగాణ

మిగతా2లో...





2

## ఆందోళనలో రైతులు

రుణమాఫీ కాలేదని ఫోన్ చేసి చెబుతున్నారు..

ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్

బీజేపీ నేతలు కష్టపడి పనిచేయాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

## ఫైనల్‌లో సినిమా చూపిస్తా

పారిస్ ఒలిపింక్స్ లో ఫైనల్ కు దూసుకెళ్లిన నీరజ్ చోప్రా

తొలి ప్రయత్నంలోనే 89.34మీటర్ల దూరం ఈటను విసిరాడు

పసిడి సాధిస్తాడన్న అంచనాలు

ఫైనల్‌లో సినిమా చూపిస్తా

11



## ఫిజీకి అండగా ఉంటాం

**ఢిల్లీ:** ఫిజీ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ'ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు రతు విలియమ్ మైవలిలీ కటోనివేర్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రస్తుతం ఫిజీ దేశ పర్యటనలో ఉన్న ఆమె ఈ అవార్డుని అందుకున్నట్లు రాష్ట్రపతి కార్యాలయం అధికారిక ఎక్స్లో పేర్కొంది. ఫిజీ పార్లమెంటును ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఫిజీని బలమైన. సంపన్నమైన దేశంగా మార్చేందుకు భారత్ అండగా నిలుస్తుందన్నారు. దీంతో రెండు దేశాల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. దాదాపు 10 ఏళ్ల క్రితం ఫిజీ పార్లమెంటులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడిన మాటలను గుర్తుచేశారు. ద్వీపదేశమైన ఫిజీలో భారతదేశ రాష్ట్రపతి పర్యటించడం ఇదే తొలిసారి.అంతకుముందు గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించిన భారతీయ సోలరైజేషన్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ స్టేట్ రెసిడెన్స్ ప్రాజెక్టు పురోగతిని ముర్ము పరిశీలించారని రాష్ట్రపతి కార్యాలయం వెల్లడించింది. ముర్ము ఫిజీ పర్యటన అనంతరం న్యూజిల్యాండ్, తిమోర్-లెస్టెలో పర్యటించనున్నారు.

## ఆందోళనలో రైతులు

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం జరిగింది. కిషన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 'హర్ ఘర్ తిరంగా', స్థానిక సంస్థల ఎన్నికలు, తాజా రాజకీయ పరిస్థితులపై నేతలు చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ కార్యాలయంలో రుణమాఫీకి సంబంధించి కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్న ఆయన, దీనికి వేల సంఖ్యలో ఫోన్లు వస్తున్నాయని తెలిపారు. రుణమాఫీ కాలేదని రైతులు ఫోన్ చేసి చెబుతున్నారని, రుణమాఫీ కాకపోవడంతో వారంతా ఆందోళనలో ఉన్నారని అన్నారు. రుణమాఫీకి ప్రాతిపదిక ఏంటో తెలియట్లేదని రైతులు చెబుతున్నట్లు వివరించారు.వచ్చే నాలుగన్నరేళ్లు బీజేపీ నేతలు కష్టపడి పని చేయాలన్న కేంద్రమంత్రి, రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి 36 శాతం ప్రజలు ఓట్లు వేశారని గుర్తు చేశారు. ప్రజల తీర్పును సవాలుగా తీసుకొని అంకిత భావంతో పని చేయాలని నేతలకు సూచించారు. ఆగస్టు 15న ఎర్రకోటపై ప్రధాని మోదీ 11వ సారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయనున్నారని, ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## అద్వానీకి అస్వస్థత.. ఆస్పత్రిలో చేరిక

(మొదటి పేజీ తరువాయి)
వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.96 ఏళ్ల అద్వానీ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. జూన్ చివర్లో కూడా ఆయన అస్వస్థతకు గురవడంతో ఎయిల్స్లో చేర్చారు. యూరాలజీ వైద్యులు ఆయనకు చికిత్స అందించారు. ఆ తర్వాత జులై మొదటివారంలో మరోసారి అనారోగ్యానికి గురవడంతో అపోలో ఆసుపత్రిలో రెండు రోజుల పాటు చికిత్స తీసుకున్నారు.నవంబరు 8న అవిభక్త భారత్లోని కరాచీ (ప్రస్తుతం పాక్లో ఉంది)లో జన్మించిన అద్వాణీ సుదీర్ఘకాలం పాటు బీజేపీలో పనిచేసి రాజకీయ కురువృద్ధుడిగా పేరుగాంచారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌరపురస్కారం 'భారత రత్న'తో సత్కరించిన సంగతి తెలిసిందే.

## అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం

**విశ్వంభర, హైదరాబాద్:** గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్ ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ది పొందలేరని వ్యాఖ్యానించారు."వరంగల్ డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోంది. ఎన్ని కష్టాలున్నా ఈ అంశంలో ముందుకెళ్తున్నాం. ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం. మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పాస్బుక్ లేకపోయినా.. తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నాం. రుణాలు మాఫీ కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. పొరపాట్లు సరిచేసి అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం. ఆగస్టు 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని వైరాలో సీఎం రేవంత్రెడ్డి ప్రారంభిస్తారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోంది" అని తుమ్మల వెల్లడించారు.

## అధ్యక్ష పదవికి బొమ్మకు అజయ్ నామినేషన్

**విశ్వంభర, బోడుప్పల్:** కాంగ్రెస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మున్సిపల్ వారీగా అధ్యక్ష కార్యదర్శుల కమిటీలు నిర్వహిస్తున్నారు. యువకులను రాజకీయపరంగా ఉత్తేజపరుస్తూ రాబోయే తరానికి పునాదిగా యువకులు రాజకీయంగా ఎదిగే దిశగా ప్రోత్సహిస్తూ, యూత్ కాంగ్రెస్ జిల్లా స్థాయి అధ్యక్ష కమిటీ ఎన్నికలు ఆగస్టు 10వ తేదీ నుండి ప్రారంభం కానున్న సందర్భంగా బొమ్మకు అజయ్ బరిలో ఉన్నందున తనని ఆన్లైన్ ఓటింగ్ ద్వారా అధిక మెజారిటీతో గెలించగలరని మేడ్చల్ , మల్కాజ్గిరి జిల్లా ప్రజానీకానికి,యువజన నాయకులకు బొమ్మకు అజయ్ విజ్ఞప్తి.

# చైనాతోనే పోటీ పడుదాం

(మొదటి పేజీ తరువాయి)
భవిష్యత్తుకు చిరునామాగా నిలుస్తుందని అభిప్రాయ పడ్డారు. దేశంలోనే జీరో కార్బన్ సిటీ ఇక్కడ ఏర్పడతుందని అన్నారు. ఫ్యూచర్ సిటీలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్తో పాటు, మెడికల్, టూరిజం, స్పోర్ట్స్, సాఫ్ట్‌వేర్, ఫార్మా విలేజ్లను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ఫ్యూచర్ సిటీ రాష్ట్ర అభివృద్ధితో పాటు పరిశ్రమలకు సిరుల పంట పండిస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణను సులభతరం చేస్తామని సీఎం ప్రకటించారు. అటువంటి సరికొత్త ఆలోచనలతోనే కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. న్యూయార్క్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వర్కింగ్ లంచ్ అనంతరం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో రౌండ్‌టేబుల్ సమావేశమయ్యారు. ఫార్మా, ఐటీ, టెక్నాలజీ, ఈవీ, బయోటెక్, షిప్పింగ్ రంగాల్లో పేరొందిన కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నఛైర్‌పర్సన్‌లు, సీఈవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్తో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పారిశ్రామిక క్లస్టర్లుగా విభజించి, అభివృద్ధి చేసేందుకు రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలు, తెలంగాణ చరిత్రపై ముఖ్యమంత్రి ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. తన మనసులోని మాటలతో పాటు తమ ప్రభుత్వం ఏం కోరుకుంటుందో.. తన రాష్ట్ర ప్రజల ఆకాంక్షలేమిటో వెల్లడిస్తానంటూ అందరినీ ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రి హోదాలో ఇది



తన మొదటి అమెరికా పర్యటన అని.. ఇక్కడి నుంచి వీలైనన్ని పెట్టుబడులు తెలంగాణకు తీసుకెళ్లాలలన్నదే తన లక్ష్యమని ప్రకటించారు.

పెట్టుబడుల గమ్యస్థానంగా దేశంలోనే అందరినీ ఆకర్షిస్తున్న తెలంగాణకు ఉన్న అనుకూలతలన్నింటినీ ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వివరించారు. ఇప్పటికే సాఫ్ట్‌వేర్, లైఫ్-సైన్స్, ఫార్మా రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలలో బలమైన పునాదులు వేసుకుందని చెప్పారు. కోవిడ్ను అధిగమించేందుకు మిలియన్ల కొద్దీ వ్యాక్సిన్‌లను తయారు చేసి ప్రపంచానికి సాయం చేసిందని అన్నారు. తెలంగాణలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని, అద్భుతమైన ప్రతిభ సంపద సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమమైన మద్దతును అందిస్తుందని ప్రకటించారు. నిజాంలు నిర్మించిన 425 సంవత్సరాల పురాతనమైన హైదరాబాద్, ఇంచుమించుగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాతో సమకాలీనంగా ఉండటం ఆసక్తి రేపుతోందని అన్నారు. అభిరుచితో పాటు అద్భుతమైన దూరదృష్టితో తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ప్రపంచ పారిశ్రామికవేత్తలందరూ ఒకసారి తెలంగాణకు రావాలని, హైదరాబాద్ నగరాన్ని సందర్శించాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. హైదరాబాద్లో ఉన్న అనుకూలతలతో పాటు అక్కడున్న అవకాశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కలిసికట్టుగా గొప్ప భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

తెలంగాణను చైనాకు ప్రత్యామ్నాయ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి దార్శనికతను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్బాబు ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు వివరించారు. ప్రపంచంలోనే టాప్ టెన్ సిటీల్లో ఒకటిగా హైదరాబాద్ను అభివృద్ధి చేస్తామని, ఆ దిశగా రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించారు. ఈ సమావేశం తెలంగాణలో కొత్త పెట్టుబడులకు మరింత ఊతమిస్తుందనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో కార్నింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రోనాల్డ్ వెర్క్లిరెన్, కేకేఆర్ పార్టనర్ దినేష్ పలివాల్, సిగ్నా ఇంటర్నేషనల్ పబ్లిక్ పాలసీ హెడ్ ఎక్రమ్ సర్పర్, న్యూజెర్సీ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బిల్ నూనన్, సేఫ్‌సీ గ్రూప్ ఛైర్మన్ ఎస్వీ అంచన్, టిల్మాన్ హోల్డింగ్స్ ఛైర్మన్ సంజీవ్ అహుజా, అమ్నీల్ ఫార్మా కో సీఈవో చింటూ పటేల్, జేపీ మోర్గాన్ చేజ్ ఈడీ రవి లోచన్ పోలా, ఆక్వాటెక్ వైస్ ప్రెసిడెంట్ (ఫైనాన్స్) సుబ్బారావు, యాక్సెంచర్ ఎండీ అమిత్కుమార్, డెలాయిట్ ఎండీ పునిత్ లోచన్, హాబిట్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ వీర బుద్ధి, బీఎన్వై మెల్లన్ ఎండీ అట్లూరి, పేస్ యూనివర్సిటీ డీన్ డా. జోనాథన్ హిల్, అకుజెన్ చీఫ్ సైంటిఫిక్ హెడ్ అరుణ్ ఉపాధ్యాయ, ఎస్ అండ్ పీ గ్లోబల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ స్వామి కొచ్చెర్లకోట, ఇంటర్కాంటినెంటల్ ఎక్స్ఛేంజ్ ఎండీ అశ్విని పన్సే పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఆర్సీసీఎం

**విశ్వంభర, హైదరాబాద్:**

తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బృందం బిజీబిజీగా గడుపుతోంది. పలు కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహిస్తూ ఒప్పందాలు చేసుకొంటున్నారు. నిన్న కాగ్నిజెంట్ కంపెనీతో అవగాహన ఒప్పందం చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రతినిధి బృందం తాజాగా మరికొన్ని కంపెనీలతో అవగాహన కుదుర్చుకున్నారు. అసెట్ మేనేజ్మెంట్ టెక్నాలజీ సర్వీసెస్, అడ్వాన్స్డ్ డేటా ఆపరేషన్స్లో ప్రముఖ కంపెనీ ఆర్సీసీయం హైదరాబాద్ తమ కంపెనీ ఏర్పాటుకు అంగీకరించింది. ఆ కంపెనీ సీఈవో గౌరవ్ సూరి, ఇతర ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు జరిపిన చర్చల్లో ఈ మేరకు ఒప్పందం కుదిరిందని సీఎంవో ఓ ప్రకటనలో వెల్లడించింది.ఆర్సీసీయం అమెరికా వెలుపల తొలిసారి హైదరాబాద్ లో కంపెనీ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అందిస్తున్న సహకారంతో తమ సేవలను మరింతగా విస్తరిస్తున్నట్టు కంపెనీ తెలిపింది. అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన సదుపాయాలకు అనుగుణంగా హైదరాబాద్లోని గొప్ప టాలెంట్ ఫోర్స్, సహజ రీతిలో ఉండే లొకేషన్, నైపుణ్యం కలిగిన స్థానిక ఉద్యోగుల లభ్యత కారణంగా అంకితభావంతో హైదరాబాద్లో డేటా సొల్యూషన్ సర్వీసులను అభివృద్ధి చేస్తున్నామని గౌరవ్ సూరి తెలిపారు.వచ్చే రెండేళ్లలో హైదరాబాద్లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగాలు లభించనున్నాయి. డీఈ షా గ్రూప్, బ్లాక్ స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్మెంట్ మద్దతుతో ఆర్సీసీయం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది. ఈ కంపెనీ తన సేవలను విస్తరణ చేపడుతున్నందుకు ముఖ్యమంత్రి కంపెనీ ప్రతినిధులను అభినందించారు. కంపెనీకి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. తెలంగాణలో ఐటీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

- సీఎం రేవంత్ రెడ్డితో స్వచ్ఛ్ బయో సంస్థ ఛైర్మన్ ప్రవీణ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో రూ.1000 కోట్ల పెట్టుబడులకు ఆ సంస్థ అంగీకరించింది. తెలంగాణలో జీవ ఇంధన ప్లాంటు నెలకొల్పనున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది.
- మరోవైపు, సీఎం రేవంత్తో ట్రైజిన్ టెక్నాలజీస్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఏఐ సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చారు. మూడేళ్లలో వెయ్యికి పైగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు ట్రైజిన్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

# కోర్టుపై ఒత్తిడి తేవొద్దు

**ఢిల్లీ:** న్యాయవాదులపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయవాదులు ఒక రోజు తమ స్థానంలో కూర్చోవాలని.. అప్పుడు తమపై ఉన్న ఒత్తిడి తెలిసి వస్తుందంటూ ఘాటుగా స్పందించారు. ఓ కేసులో న్యాయవాది విచారణ ఆలస్యమవుతోందని.. ముందుగా విచారణ చేపట్టాలని, తేదీని చెప్పాలని కోరగా.. దాంతో సీజేఐ మండిపడ్డారు. కోర్టుకు ఆదేశాలు జారీ చేయొద్దంటూ హెచ్చరించారు. మంగళవారం సుప్రీంకోర్టులో మహారాష్ట్రలో శివసేన ఎమ్మెల్యేలు, ఎన్‌సీపీ ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన పిటిషన్లపై విచారణ జరిగింది. ఎమ్మెల్యే అనర్హత కేసులో శాసన సభ స్పీకర్ రాహుల్ నర్వేకర్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ శివసేన యూబీటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

ఈ కేసు విచారణ మంగళవారం సుప్రీంకోర్టుల విచారణకు వచ్చింది. అయితే, త్వరలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో కేసు విచారణను త్వరగా విచారించాలని కోర్టును కోరారు. ఎన్నికలకు సమీపిస్తున్నందున విచారణ తేదీని నిర్ణయించాలని కోరారు. ప్రతివాదులు డాక్యుమెంట్ల పరిశీలన కోసం కొంత సమయం కావాలని కోరారు. దీంతో కోర్టు గురువారం వరకు సమయం ఇచ్చింది. దీంతో శివసేన యూబీటీ తరఫు న్యాయవాది అంతకన్నా ముందే విచారణ జరపాలని కోరారు. ఈ క్రమంలో అసహనానికి గురైన సీజేఐ సదరు న్యాయవాదిపై మండిపడ్డారు. న్యాయమూర్తులకు ఆదేశాలు ఇవ్వొద్దన్నారు. ప్రతి ఒక్కరూ తమకు ఇష్టం వచ్చిన తేదీ కావాలని డిమాండ్ చేస్తున్నారని.. కోర్టుపై ఎంత ఒత్తిడి ఉందో మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. న్యాయవాదులు ఒకరోజు తమ స్థానాల్లో కూర్చోవాలని.. అప్పుడు తమపై ఉన్న ఒత్తిడి తెలుస్తుందన్నారు.

కోర్టుపై ఒత్తిడి తేవొద్దని.. ప్రతి కేసును విచారిస్తామని స్పష్టం చేశారు. తమపై ఉన్న పని ఒత్తిడిని అర్థం చేసుకోవాలని చెప్పారు. మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో శివసేన ఎమ్మెల్యేలు పలువురు ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్ ఠాక్రే వర్గం స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. అలాగే శరద్ పవర్ ఎన్సీపీ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు సైతం తిరుగుబాటు చేసి ప్రభుత్వం చేరిన విషయం తెలిసిందే. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేందుకు నిరాకరించారు. దాంతో రెండు పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ విషయంలో అజిత్ పవార్ గ్రూప్ ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు పంపిన విషయం తెలిసిందే. విచారణ సందర్భంగా అజిత్ వర్గం సమాధానం చెప్పేందుకు మూడువారాలు గడువు కోరింది. ఈ మేరకు కోర్టు అనుమతి ఇచ్చింది.

## ఐటీపై ఫోకస్ పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)
నుంచి 57,706 కోట్ల ఐటీ ఎగుమతులు ఉంటే 2023-24 కాలానికి 26,948 కోట్ల ఎగుమతులే జరిగాయని అన్నారు. ఇక ఐటీ ఎంప్లాయిమ్మెంట్ కల్పన కూడా భారీగా పడిపోయింది. 2022-23 కాలంలో 1,27,594 కొత్త ఉద్యోగా-లు వస్తే... 2023-24 లో కేవలం 40,285 ఉద్యోగాలు మాత్రమే కల్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరేడేళ్లలో తెలంగాణలో ఐటీ ప్రగతి గణనీయంగా పెరిగేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. సింగిల్ విండో విధానం, టీఎస్ ఐపాస్, ఐటీ రంగానికి సంబంధించి ప్రభుత్వ పాలసీల కారణంగా అత్యంత వేగంగా హైదరాబాద్ లో ఐటీ రంగం అభివృద్ధి చెందిం-దన్నారు. హైదరాబాద్ ను దేశానికి ఐటీ కేంద్రంగా చేసేందుకు ఎంతో కృషి చేశామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐటీ రంగాన్ని పూర్తిగా విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆర్థిక ప్రగతికి ఐటీ రంగం పురోగతి ఎంతో మేలు చేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఐటీని రంగాన్ని పట్టించుకోకపోతే రాష్ట్రం ఆర్థికంగా, ఉపాధి కల్పన పరంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఐటీతో పాటు ఐటీఈఎస్ రంగాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ నగరంలో ఐటీ రంగం పుంజు-కోవాలంటే ప్రభుత్వం ప్రత్యేకంగా దీనిపై ఫోకస్ పెట్టాలని కోరారు. ఔత్సహిక యువ పారిశ్రామికవేత్తలకు, స్టార్ట్ అప్ కంపెనీలకు అన్ని విధాలుగా మద్దతు ఇవ్వాలని...ఐటీ రంగానికి ఉపయోగపడే విధానాలు తేవాలని కోరారు.

## నిశితంగా గమనిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)
తెలుసుకుంటున్నామని అన్నారు. బంగ్లా రాజకీయ పరిస్థితులు, భారత ప్రభుత్వ వైఖరికి సంబంధించి జైశంకర్ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. "భారత్-బంగ్లాదేశ్ ల మధ్య దశాబ్దాలుగా సత్సంబంధాలు ఉన్నాయి. జనవరిలో ఎన్నికలు జరిగినప్పటినుంచి బంగ్లా రాజకీయాల్లో ఉద్రిక్తతలు, విభజనవాదం నెలకొన్నాయి. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ దేశానికి సూచించాం. అక్కడి రాజకీయ పార్టీలకు ఇదే విషయం చెప్పాం. బంగ్లాదేశ్లోని ఆయా చోట్ల మైనారిటీ వర్గాల ఆలయాలు, వ్యాపార కేంద్రాలపైనా దాడులు జరగడం ఆందోళనకరం. రాజీనామా అనంతరం భారత్ కు వచ్చేందుకు అనుమతి కోరుతూ షేక్ హసీనా విజ్ఞప్తి చేశారు. ఫ్లైట్ క్లియరెన్స్ కోసం బంగ్లాదేశ్ అధికారుల నుంచి అభ్యర్థన వచ్చింది. సోమవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. బంగ్లాదేశ్లో 19 వేల మంది భారతీయులు ఉన్నారు. వారిలో తొమ్మిది వేల మంది విద్యార్థులే. ఇప్పటికే పెద్ద సంఖ్యలో విద్యార్థులు జులైలోనే బారత్ కు తిరిగి వచ్చేశారు. దౌత్యవేత్తలు ద్వారా అక్కడున్న భారతీయులతో టచ్లో ఉన్నాం. మైనారిటీల పరిస్థితులను గమనిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలకు అవసరమైన భద్రత కల్పించాలి" అని కేంద్ర మంత్రి జైశంకర్ పేర్కొన్నారు.

## జీవో 33 కొనసాగించం

- ఎంబీబీఎస్ ప్రవేశాల జీవోపై స్పష్టత ఇచ్చిన మంత్రి దామోదర రాజనర్సింహ



**విశ్వంభర, హైదరాబాద్:** వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు విషయంలో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 33 పై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ స్పష్టత ఇచ్చారు. జీవ 33తో స్థానిక విద్యా-ర్థులు నష్టపోతారంటూ మాజీ మంత్రి కేటీఆర్ 'ఎక్స్' వేదికగా చేసిన వ్యాఖ్యలకి మంత్రి స్పందించారు. ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపునకు సంబంధి 2017 జులై 5న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 114ని ప్రస్తావించిన మంత్రి.. ఆ జీవోలోని 9 నుంచి 12 తరగతి వరకు చదివిన విద్యార్థులను స్థానికులుగా పరిగణిస్తూ చేసిన నిబంధనను జీవో 33లో కొనసాగించామని పేర్కొన్నారు.అయితే, అదే జీవోలోని 6 నుంచి 12 వరకు కనీసం నాలుగేళ్లు విద్యార్థులు చదివిన ప్రాంతానికి స్థానికతను వర్తింపజేయాలన్న నిబంధనను కొనసాగించలేమని మంత్రి స్పష్టం చేశారు. జీవో 114లోని ఈ నిబంధన ప్రకారం విద్యార్థి నాలుగేళ్లు తెలంగాణలో.. మిగిలిన మూడేళ్లు ఏపీలో చదివితే వారిని తెలంగాణ స్థానికులుగా పరిగణించారని గుర్తు చేశారు. అయితే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జూన్ 2తో పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో నిబంధనను కొనసాగించలేమని మంత్రి పేర్కొన్నారు.

# జన గణనలో కులగణన..
# పార్లమెంట్‌లో బీసీ బిల్లు కోసం జంతర్‌మంతర్ వద్ద ధర్నా!

**ఢిల్లీ:** జన గణనలో కులగణన చేపట్టాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిల్లీలోని పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరిపారు. ఈ భారీ ప్రదర్శనకు జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షులు గువ్వల భరత్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షత వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేశారు. వందలాది మంది సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పార్లమెంట్ కు రావడంతో జంతర్ మంతర్ దద్దరిల్లిపోయింది. ఓట్లు బీసీలవి – సీట్లు అగ్రకులాలకా! జనాభా ప్రకారం వాటా పంచాలి అంటూ ధర్నాకు హాజరైన ఆందోళనకారులు నినాదాలు చేశారు.



రాజ్యాధికారంలో వాటా పంచకుండా బీసీలకు ఎన్ని రోజులు అన్యాయం చేస్తారని ఆర్ కృష్ణయ్య ప్రశ్నించారు. ధర్నానుద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆఘమేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం..బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని 30ఏళ్లుగా పోరాడుతున్నా పట్టించు కోవడంలేదని విమర్శించారు. బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా గొర్రెలు, గేదెలు, పందులు, పెన్షన్లతో ఓట్లు వేయించుకొని బీసీలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు. చివరకు కులగణన చేసి బీసీల జనాభా కూడా లెక్కించడానికి అగ్రకుల పాలకులకు మనసు రావడం లేదని కృష్ణయ్య ఆరోపించారు.. లెక్కలు తీస్తే రిజర్వేషన్లు పెంచవలసి వస్తుందని భయపడుతున్నారని న్నారు. బీసీలకు కేంద్రస్థాయిలో ఒక్క స్కీమ్ కూడా లేదని, కాలేజీ కోర్సుల్లో చదివే విద్యార్థులకు ఫీజులు కూడా మంజూరు చేయడం లేదన్నారు. భారతదేశం అగ్ర దేశంగా తయారవుతుందని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు చదువుకునే పేదలు తమపిల్లలకు ఫీజులు కూడా కట్టే స్థితిలో లేదన్నారు. రాజ్యాంగ రచన సమయంలోనే బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేదన్నారు.

మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచివేశారని ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. రాజకీయ రంగంలో బీసీలకు ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుందన్నారు. అలాగే ప్రస్తుత లోక్ సభలో 545 లోక్ సభ సభ్యులలో బీసలు కేవలం 96 మందేనన్నారు.

తెలంగాణ లో 119 మంది ఎమ్మెల్యేలకు 22 మంది మాత్రమే బీసీలని, 33 జిల్లాలకు 18 జిల్లాల నుంచి అసెంబ్లీకి ఒక్క బీసీ ఎమ్మెల్యే కూడా ప్రాతినిధ్యం వహించడం లేదని ఆర్ కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 మంది ఎమ్మెల్యేలు ఉండగా బీసీ 40 మంది దాటడం లేదన్నారు.

కేంద్రంలో బీసీలకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలన్నారు. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరారు.



# ఆచార్య జయశంకర్.. అందుకో మా జోహార్

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ కోసం గట్టిగా నిలబడ్డారని.. ఆజన్మాంతం తెలంగాణ సాధనే ఆశ, శ్వాసగా బతికిన మహనీయుడని.. ప్రొ. కోదండ రామ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డా.కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రొ. జయశంకర్ సార్ 90వ జయంతి వేడుకలను చైతన్యపురి శివాజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం సార్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు అనంతరం కోదండరాం మాట్లాడుతూ జయశంకర్ సార్ ఆలోచనలు ఆచరణలో పెట్టాలని, సదా స్మరించుకుంటూనే ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉద్యమకారులుగా మనం కంకణ బద్ధులుమై సంఘటితంగా ముందుకు సాగాలని కోరారు. తెలంగాణకే ఉద్యామానికి ప్రధాన కేంద్రంగా ఉన్నటువంటి ఎల్బీనగర్ లో ప్రొ. జయశంకర్ సార్ జయంతి వేడుకలను జరపటం చాలా సంతోషకరమైన విషయమని కోదండ రామ్ అన్నారు. జయశంకర్ సార్ నీళ్లు, నిధులు, నియామకాల రంగాల్లో తెలంగాణ కు జరిగిన అన్యాయాలను ఎత్తి చూపారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మనం సీమాంధ్రు పాలకుల కింద వలసగా మారిపోయినాము, వలసగా మారిన తెలంగాణ విముక్తి కోసం మనమందరం ఒక తాటిపై వచ్చి కొట్లాడాలి, కొట్లాడకపోతే తెలంగాణ కు ఆత్మగౌరవం లేదు, బతుకు లేదు ,భవిష్యత్తు లేదని చేప్పేవారని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డా.కాచం సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం వేల గొంతులను సృష్టించి లక్షల పిడికిళ్లు పైకెత్తేలా చేసి తెలంగాణను రణనినాదంగా మార్చి నాలుగుకోట్ల ప్రజల ఆకాంక్షను విజయపథం వైపు నడిపించిన మహోన్నత వ్యక్తి జయశంకర్







సార్ అని అన్నారు. రాష్ట్రం రావడం ఎంత ముఖ్యమో వచ్చిన తరవాత కూడ తెలంగాణను బాగు చేసుకునే బాధ్యత కూడ అందరిపైనా ఉందని జయశంకర్ సార్ చెప్పిన మాటలను ఈసందర్భంగా కాచం గుర్తు చేసారు. ఆనాటి తెలంగాణ ఉద్యమంలో జ్ఞాపకాలను గుర్తు చేస్తూ అన్ని వర్గాల ప్రజలు , విద్యార్థులు, కవులు, కళాకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసారన్నారు. తెలంగాణ ఉద్యమం రగులుతున్న సమయంలో ఎల్బీనగర్ చౌరస్తా లో ప్రాణ త్యాగం చేసిన కాసోజు శ్రీకాంతా చారి ఆత్మార్పణం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం తారా స్థాయికి తీసుకువెళ్ళిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం జరిగిందన్నారు. పదేండ్ల కాలంలో ఉద్యమకారులకు నిరాశలో ఉన్నారన్నారు. . తెలంగాణ ఉద్యమ కాలం నాటి నుంచి నేటి వరకు తెలంగాణ ఉద్యమకారులు , తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రో కోదండ రామ్ అండదండగా ఉంటున్నారని కాచం సత్యనారాయణ అన్నారు. పదేళ్ల కాలం తరువాత నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తామని, వారికి ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పిన మాటలను గుర్తుచేస్తూ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నేతగా ప్రొ. కోదండ రామ్ ప్రభుత్వంతో ఉద్యమకారుల గురించి మరొకసారి చర్చలు జరిపి 119 నియోజక వర్గాలలో, నియోజకవర్గానికి ఒక వంద మందిని గుర్తించి మొదటి దఫా లో రెండొందల యాభై గజాల స్థలం ,ఇరవై ఐదు వేల రూపాయల పెన్షన్ ను ఉద్యమకారుల ఇవ్వాలని కాచం కోరారు. అందుకోసం ఒక సంక్షేమ నిధి బోర్డు ని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని డా.కాచం సత్యనారాయణ కోరారు.

**తెలంగాణ దిక్సూచి జయశంకర్ సార్...**

# గాంధీజీలో మిషన్ పరివర్తన్ అవగాహన సదస్సు

- యువతే మన దేశ భవిత -నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి

**విశ్వంభర, చండూర్:** డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపేందుకు పోలీస్ శాఖ రంగం సిద్ధం చేసింది. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్గొండ డి.ఎస్.పి. శివరాం రెడ్డి స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా రూపొందించిన 'మిషన్ పరివర్తన్' కార్యక్రమంలో భాగంగా హై స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు . యువకుల పాలిట శాపంగా మారుతున్న మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అడుగులు ముందుకు వేసిందని, మిషన్ పరివర్తన్ పేరుతో గంజాయి సేవిస్తున్న యువతను గుర్తించి వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించి మార్పు తీసుకువచ్చేందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మాదిరిగా గంజాయి సేవించిన వారిని



గుర్తించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన కిట్లను అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో ఉంచామని తెలిపారు. గంజాయితోపాటు ఇతర మాదక ద్రవ్యాలు సేవించిన వారిలో శరీరంలో ఆరు నెలల పాటు వాటి అవశేషాలు ఉంటాయని, ఇలా పోలీసులకు దొరికిన వారికి ఒకటి రెండుసార్లు పునర్వవస్థీకరణలో భాగంగా కౌన్సిలింగ్ ఇస్తారని మూడోసారి కూడా దొరికితే ఆరు నెలల పాటు జైలు శిక్ష పడేలా పోలీసులు ప్రణాళిక రూపొందించారన్నారు. కావున విద్యార్థులు, యువత గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. సిఐ అట్టి వెంకటయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి యుక్త వయసు అనేది జీవితంలో చాలా ముఖ్యమైందని ఈ ప్రాయంలోనే వారి భవిష్యత్తుకు పునాదులు పడతాయని, జీవితంలో బాల్యంలో లక్ష్యాలను ఎంచుకున్నప్పటికీ వాటిని సాకారం చేసుకునే సమయం ఇదేనని, ఈ సమయంలో వారు పెడదారిన పడితే భవిష్యత్తు అంతా అంధకారంగా మారడంతో పాటు సమాజంలో ప్రత్యేకంగా గెంటివేసేలా వారి జీవితాలు తయారవుతాయని తెలిపారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మిషన్ పరివర్తన్ అవగాహన సదస్సు మా పాఠశాలలో నిర్వహించడం గర్వంగా ఉందని , మాదక ద్రవ్యాలను అరికట్టే విధంగా ప్రతిఒక్కరు భాగస్వాములు అవ్వాలని సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ఎలాంటి అసాంఘిక శక్తులనైనా రూపుమాపాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కృష్ణయ్య ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.







# గర్భిణీకి పోలీసుల రక్షణ

- మానవత్వం చాటిన మాడుగుల పోలీసులు
- అత్యవసర పరిస్థితిలో పురుడు పోసిన పోలీసులు
- అభినందించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

**విశ్వంభర, రంగారెడ్డి:** రాత్రి సమయంలో కుటుంబ సభ్యుల తోడు లేకుండా అత్యవసర పరిస్థితిలో ఉన్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఒక గుర్తు తెలియని గర్భిణికి పోలీసులే రక్షణగా ఉండి స్థానిక మహిళల సహాయంతో పురుడుపోసి తమ గొప్ప మనసును చాటిన ఘటన రాచకొండ కమిషనరేట్, ఇబ్రహీంపట్నం ఏసీపీ పరిధిలో ఉన్న మాడ్గుల పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆగస్టు 5వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో మాడ్గుల పోలీసు సిబ్బంది, గ్రామంలో గస్తీ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి డయల్ 100కు కాల్ చేసింది. సిబ్బంది తిరిగి కాలర్‌కి కాల్ చేయగా "మాడ్గుల రైతు వేదిక దగ్గర గుర్తు తెలియని ఒక గర్భిణీ ఇద్దరు పిల్లలతో ఉండి ఏమడిగినా సమాధానం చెప్పట్లేదు" అని ఫోన్ చేసిన సదరు వ్యక్తి పోలీసులకు తెలియజేశాడు. గస్తీ పోలీసులు తక్షణమే స్పందించి వెంటనే అక్కడికి చేరుకొని ఆమెను విచారించగా "తన పేరు కుమీ భాయ్ అని, ఊరు పోలేపల్లి, చెంచోలు మండలం, కర్ణాటక రాష్ట్రం అని, వారం రోజుల కింద ఇంటి నుంచి వచ్చానని, తన భర్త పేరు గిరీష్ అని, ఒక ఫోన్ నంబర్ చెప్పింది. పోలీసులు ఆ నంబర్ కి ఫోన్ చేయగా ఆ ఊరి పెద్ద మనిషి ఫోన్ లిఫ్ట్ చేసి ఆమె భర్త నా పక్కనే ఉన్నాడని ఆమె గత జూలై 29న ఇంటి నుంచి వెళ్లి పోయిందని, చెంచోలు స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చామని చెప్పి ఎఫ్ఐ ఆర్ కాపీ పంపించాడు. మేము దగ్గర్లో లేము వాళ్ళ తమ్ముడు రాహుల్ హైదరాబాద్‌లో ఉంటాడు అనగా, అతని ఫోన్ నంబర్ తీసుకొని అతనికి సమాచారం అందించి వారికి ఆహారం సమకూర్చిన తర్వాత స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్ళేలోపు తీవ్రమైన పురిటినొప్పులతో బాధపడుతున్న ఆ మహిళకు పెట్రో కార్ అడ్డం పెట్టి వెంటనే స్థానిక మహిళలను పిలిపించి అక్కడే ప్రసూతి చేశారు. తర్వాత తల్లిని, బిడ్డని పోలీసులు స్వయంగా వారి సోదరుడు రాహుల్‌తో కలిసి మాల్ వరకు తీసుకెళ్లి అక్కడి నుంచి కోఠి మెటర్నిటీ హాస్పిటల్‌కి తరలించారు. ప్రస్తుతం తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వర్తించడంతో పాటు మానవత్వంతో సదరు మహిళకు అండగా నిలిచిన పెట్రో కార్ సిబ్బంది రాజేందర్, సురేశ్‌లను రాచకొండ సీపీ సుధీర్ బాబు, మహేశ్వరం డీసీపీ సునితా రెడ్డి అభినందించారు.

# అరుణాచల గిరి ప్రదక్షిణకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు




**విశ్వంభర, దిల్‌సుఖ్‌నగర్:** రాఖి పౌర్ణమి సందర్బంగా తమిళనాడు లోని అరుణాచలగిరి ప్రదక్షిణకు హైదరాబాద్ -2 డిపో దిల్‌సుఖ్‌నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కృష్ణ మూర్తి తెలిపారు.ఆగస్టు17 న రాత్రి 7:15 గంటలకు దిల్‌సుఖ్‌నగర్ నుంచి బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా అరుణాచలం చేరుకొంటుందని చెప్పారు. తిరిగి 19 తేదీన మధ్యాహ్నం హైదరాబాద్ బయలుదేరుతుందన్నారు. ఒక్కరికి టికెట్ ఛార్జీ రూ.3600 అని వెల్లడించారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. www. tgsrtc online.in website ద్వారా కానీ, లేదా దగ్గర లో ఉన్న ఏటీబీ ఏజెంట్ వద్ద చేసుకోగలరు. వివరాలకు 9959226249/ 9346559649/ 9666350995 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



# భారత ఉదయ గీతిక రవీంద్ర ఠాగూర్

(ఆగష్టు 7 రవీంద్రుని వర్థంతి సందర్భంగా)



రవీంద్రనాథ్ ఠాగూర్ గొప్ప మానవతావాది, చిత్రకారుడు, దేశభక్తుడు, కవి, నాటక రచయిత, నవలా రచయిత, కథకుడు, తత్వవేత్త మరియు విద్యావేత్త. భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్.వంగదేశంలో 1861 మే 7వ తేదీన దేవేంద్రనాథఠాగూర్, శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జన్మించాడు. ఠాగూర్ గానూ, రవీంద్రుని గానుప్రసిద్ధుడైన ఈయన తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి ఈయనే. రవీంద్రుడు కేవలం రచయితగానే ఉండిపోక, బాలల హృదయాలను వికసింపచేయటానికై ప్రాచీన మునుల గురుకులాల తరహాలోనే శాంతినికేతన్గా ప్రసిద్ధి గాంచిన విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. అది అయిదుగురు విద్యార్థులతో మొదలై, క్రమంగా విస్తరించింది. చిన్న పిల్లలు ఉపాధ్యాయుల ఇళ్ళల్లో భోజనం చేసేవారు. ప్రాతఃకాలానే నిద్ర లేవడం, కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శుభ్రపరచుకొని స్నానం చేయడం, ప్రార్థన చేయటం, నియమిత వేళలలో నిద్ర పోవటం వారి దినచర్య. ఆరోగ్యం కాపాడుకోవటం, పరిశుభ్రత, సత్యాన్నే పలుకుట, కాలినడక, పెద్దలను, గురువులను గౌరవించటం వారికి నేర్పేవారు. 1919 లో కళా భవన్ ను ఆయన స్తాపించారు. ఇక్కడ విద్యార్థులు విభిన్నకళలను నేర్చుకునేవారు. స్వాతంత్ర్యసాధన,జనగణమణ రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలున్నవాడు. హిందూ మేళాలో దేశభక్తి గీతాలను పాడాడు. పృథ్వీరాజు పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించాడు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్ను నిర్బంధించినపుడు. రవీంద్రుడు తీవ్రంగా విమర్శించాడు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖపాత్ర వహించాడు.జాతీయ నిధికి విరాళాలు వసూలు చేశాడు. భారత మాత ఒడిలో సువిశాల ఆకాశంలో నిలువ్వెత్తుగా రెపరెపలాడుతూ, వికసించిన మువ్వన్నెల జెండా, స్వేచ్ఛా సువాసనలు వెదజల్లుతుంటే, మల మల మసిలి ఉడుకెత్తిన రక్తాన్ని నరనరాన ప్రవహింపచేస్తూ, బిగ పట్టిన గుండె గొంతుకతో జన గణ మన అధినాయక జయహే ! అంటూ భారత జాతి పాడుకునే 52 సెకన్ల జాతీయ గీతాన్ని అందించినది.. విశ్వ కవి గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్. రవీంద్రనాథ టాగోర్ 1896 లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులోమొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరాన్ని ఆలపించాడు. రవీంద్రుడు వ్రాసిన ' జనగణమన 'ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం", "జనగణమన" లపై దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుధీర్ఘచర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన' దే పైచేయి అయింది.దీంతో రాజ్యాంగ సభ కమిటీఅధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన ను జాతీయ గీతంగా వందేమాతరం ను జాతీయ గేయంగా ప్రకటించారు. అదే సమయంలో రెండూ సమాన ప్రతిపత్తి కలిగి ఉంటాయని స్పష్టం చేసాడు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనపుడు రవీంద్రుడు మానసికంగా కృంగిపోయి అనారోగ్యానికి గురి అయ్యాడు. తీవ్రంగా వ్యాధితో బాధపడుతూ, చికిత్సకై కలకత్తా నగరానికి వెళ్లాడు. కానీ ప్రయోజనం లేకపోయింది. రచయితగా, సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా గొప్ప మానవతావేత్తగా ఠాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. గీతాంజలి', గోరా, ఘరే బైరే మొదలైన రచనలన్నీ సహజత్వం ఉట్టిపడేలా సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా వాడుక భాషలో, సరళమైన శబ్దాలతో ఉండేలా,దేశభక్తిని, విశ్వమానవ సౌభ్రాతత్వం చాటేలా రెండు గీతాలను భారతదేశం(జనగణమన), బంగ్లాదేశ్ (అమార సోనార్ బంగ్ల) జాతీయ గీతాలను రచించారు. ఈయన కేవలం గీత రచయిత మాత్రమే కాదు.. నాటక రచయిత, నాటక కర్త, వక్త వ్యాఖ్యతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రసిద్ధి చెందాడు. వీటితో పాటు ప్రపంచ ప్రజలందరినీ ఉత్తేజపరిచే సందేశాన్నిచ్చిన విశ్వకవి మాతృభూమి, మానవ సంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 1941వ సంవత్సరంలో ఆగస్టు 7వ తేదీన తుదిశ్వాస విడిచారు. రవీంద్రుని రచనలలో గీతాంజలి చాలా గొప్పది.ప్రపంచ సాహిత్యంలో ఇది గొప్ప రచన.రవీంద్ర నాథ్ ఠాగూర్ బెంగాలీ భాషలో రాసుకున్న భక్తి గీతాలను ఇంగ్లీష్ లోకి అనువదించి 'గీతాంజలి ' పేరు పెట్టారు. మానవుని కృంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమ భావంతో చూసి, శ్రమ గొప్ప తనాన్ని సూచించే మహత్తర సందేశ సారాంశమే గీతాంజలి. మానవుని కృంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమభావంతో చూచి శ్రమ యొక్క గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. రవీంద్రుని గీతాంజలిలో విస్తృతంగా జనప్రియమైన రచన, జీవితంలో ప్రతిరోజూ..

క్రితం రోజు కన్నా..
కాస్తో కూస్తో ఎక్కువ విషయాలు నేర్చుకోవాలి...
చెడుగా ఆలోచించే గుణమే
సగం సమస్యలకు కారణం...
నువ్వు ధైర్యంగా ఒక అడుగు ముందుకు వేస్తే..
విజయం పది అడుగులు ముందుకు వస్తుంది..

ఇలాంటి విశ్వకవి రవీంద్రుని కలం నుంచి జాలువారిన కోట్స్.

"ఎక్కడ మనస్సు నిర్భయంగావుంటుందో, ఎక్కడమానవుడు సగర్వంగా తల ఎత్తుకుని తిరుగుతాడో,ఎక్కడవిజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో, ఎక్కడ ప్రపంచం ముక్కముక్కలై ఇరుకైన గోడల మధ్య మ్రగ్గిపోవదో,ఎక్కడ మాటలు అగాధమైన సత్యం నుంచి బాహిరిల్లుతవో,ఎక్కడా విరామమైన అన్వేషణ,పరిపూర్ణత వైపు చేతులుచాస్తుందో,ఎక్కడ పరిశుద్ధ జ్ఞానవాహిని మృతాంధ విశ్వాసపుటెడారిలో ఇంకిపోదో, తలపులో పనిలో నిత్య విశాల పథాలవైపు ఎక్కడ మనస్సు పయనిస్తుందో-ఆ స్వేచ్ఛాస్వర్గంలోకి, తండ్రీ! నా దేశాన్ని మేల్కొంచేట్టు అనుగ్రహించు.

ఎక్కడ మనస్సు నిర్భయంగా వుంటుందో, ఎక్కడ మానవుడు సగర్వంగా తల ఎత్తుకుని తిరుగుతాడో, ఎక్కడ విజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో, ఎక్కడ ప్రపంచం ముక్క ముక్కలై ఇరుకైన గోడల మధ్య మ్రగ్గిపోవదో, ఎక్కడ మాటలు అగాధమైన సత్యం నుంచి బాహిరిల్లుతవో, ఎక్కడ అవిరామమైన అన్వేషణ, పరిపూర్ణత వైపు చేతులు చాస్తుందో, ఎక్కడ పరిశుద్ధ జ్ఞాన వాహిని మృతాంధ విశ్వాసపు టెడారిలో ఇంకిపోదో, తలపులో పనిలో నిత్యవిశాల పదాలవైపు ఎక్కడ మనస్సు పయనిస్తుంది - ఆ స్వేఛ్ఛా స్వర్గంలోకి, తండ్రీ! నా దేశాన్ని మేల్కొంచేట్టు అనుగ్రహించు అన్నారు. ఇది యిప్పటికి ఎప్పటికి ఓ మహా అద్భుత కావ్యం చరిత్రలో నిలిచిపోతుంది.

అంతరహితునిగా నన్ను నలరఁ జేసి మాటిమాటికి
బోర్లించి మరల నూత్న ప్రాణమును నింతు వీక్షుద్ర
పాత్రయందు నీకటాక్షంబుచేత లో కైకనాథ !
కొండకోనల నీపిల్లఁ గ్రోవి యందు
నూతనానందమధురసం గీతములను
నూఁదుచుందువు మిగుల వినోదముగను
నీకటాక్షంబు చేత లో కైకనాథ!
అమృతకరముల నీవు నన్నంటఁ గానె
హర్షమునఁ బొంగి నామది యాపఁగాని
వాక్సుధాపూరములఁ గొల్పు వక్త్రమందు
నీకటాక్షంబు చేత లో కైకనాథ !
కురియుచుందువు నాచిన్న కరములందె
యెంత కాలము చన్న న నంతవరము ;
లెంతఁగురిసిన నవకాశ మింక నుండు
నీకటాక్షంబు చేత లో కైకనాథ !

తగీతాంజలి కొంత వరకైనా అర్థం కావాలంటే కవిత్వ రసాన్ని హృదయానుభవంగా తీసుకోగల సంస్కారం ఉండాలి. గీతాంజలి సంపూర్ణంగా అర్థం కావాలన్నా, అనుభవంలోకి రావాలన్నా, ఈశ్వరుడు లో విశ్వాసం ఉండాలి.

**రవీంద్రుని కలం నుంచి జాలువారిన అనేక రచనలు..**

1913వ సంవత్సరం నవంబర్ లో సాహిత్యానికి సంబంధించి గీతాంజలికి నోబెల్ పురస్కారం లభించింది. ఈ నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయ మరియు మొదటి ఆసియా వ్యక్తి రవీంద్రనాథ్ ఠాగూర్.రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన ప్రసిద్ధ రచనలు గీతాంజలి, ఇల్లు మరియు ప్రపంచం, పోస్ట్ మాస్టర్, చోకర్ బాలి, తుమ్మెదలు, గోరా, వేచి ఉంది, స్నేహితుడు, ప్రేమ స్వభావం, పేపర్ బోట్లు, బాలకా, మానసి , సోనార్ తారి, గితిమాలయ. ప్రధాన నాటకాలు రాజా, పోస్ట్ ఆఫీసు, కదల లేనివి, ముక్త ధార జలపాతం, రక్తక రవి. మంచి గుర్తింపు పొందిన నవలలు గోరా, ఘరే-బైరే, యోగా యోగ్ అని చెప్పవచ్చు. వీటితో పాటుగా ఇతర అనేక రచనలు, కవితలు, పద్యాలు ఉన్నాయి. ఠాగూర్ అద్భుతంగా వ్రాసిన సుదీర్ఘ రచన గోరా 1880 సంవత్సరంలో వలస పాలనలో ఉన్న పశ్చిమ బెంగాల్ సామాజిక , రాజకీయ మరియు మతపరమైన సమాజాన్ని చక్కగా చిత్రీకరించారు. ఇది ఠాగూర్ ఐదవ సాహిత్య నవల. తాత్విక ప్రశ్నలు, వేదాంత, రాజకీయ చర్చలతో పాటు, స్వేచ్ఛ, సార్వత్రిక సోదరభావం, లింగం, స్త్రీ హక్కులు, కుల దుఃఖం, వర్గ అసమానత వంటి అంశాలతో నిండిన గాఢంగా సృష్టించబడిన కథానాయకుడు గోరాను ముందుకు తీసుకువస్తుంది. సంప్రదాయం, ఆధునికత, పట్టణ, గ్రామీణ అంతరం, జాతీయవాదం, వలసవాదం మిళితమై ఉంటాయి.జలియన్‌వాలాబాగ్ మారణకాండకు వ్యతిరేకంగా 1919లో బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చిన నైట్ హుడ్ అనే అవార్డును తిరస్కరించ వలసి వచ్చింది. 1915లో పాలక బ్రిటీష్ ప్రభుత్వం ఠాగూర్ కు నైట్ బిరుదు ఇచ్చింది, అయితే కొన్ని సంవత్సరాలలో భారతదేశంలోని బ్రిటిష్ విధానాలకు నిరసనగా ఆ గౌరవానికి రాజీనామా చేశాడు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్‌ను నిర్బంధించినపుడు రవీంద్రుడు తీవ్రంగా విమర్శించాడు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖ పాత్ర వహించాడు.

**తెలుగు నేలతో ఠాగూర్ కు విడదీయరాని అనుబంధం..**

మన తెలుగు నేలకు ఠాగూర్ తో విడదీయరాని అనుబంధం ఉంది: రవీంద్ర నాథ్ ఠాగూర్ దక్షిణ భారతదేశ పర్యటన లో ఉన్నప్పుడు ఒక రోజు ఆంధ్ర ప్రదేశ్, చిత్తూరు జిల్లా లోని మదనపల్లి బెసెంట్ థియోసాఫికల్ కళాశాల విద్యార్థులతో, ముఖాముఖి చర్చలో పాల్గొనేందుకు అక్కడికి చేరుకున్నారు. అక్కడ ఉన్న సమయంలోనే ఒక ఉదయాన కళాశాల ఆవరణంలో ఉన్న ఒక గులమల్లె చెట్టు క్రింద కూర్చొని జన గణ మన ఇంగ్లీష్ లోనికి అనువాదించారు. ఆ తర్వాత దానిని తన అందమైన చేతి వ్రాత తో రాసి, దాన్ని క్రింద భాగంలో మార్నింగ్ సాంగ్ ఆఫ్ ది ఇండియా (భారత ఉదయ గీతిక) అని నామకరణం చేశారు. నాటి తారీఖు 18 ఫిబ్రవరి 1919 అని రాశారు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు ఠాగూర్ మానసికంగా కృంగిపోయి, అనారోగ్యానికి గురయ్యారు. మాతృ భూమి, మానవ సంబంధాల పట్ల అచంచలమైన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న రవీంద్ర నాథ్ ఠాగూర్, 1941ఆగష్టు 7న స్వస్థలం కలకత్తా లో మరణించాడు. రవీంద్రనాథ్ ఠాగూర్ గొప్ప రచనలు ఇప్పటికీ దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తాయి మరియు ప్రోత్సహిస్తాయి.



- కొండేటి ప్రకాష్.
7981781086

# బహుముఖ ప్రజ్ఞాశాలి, బాల సాహితీవేత్త డోకల సుజాతాదేవి



డోకల సుజాతాదేవి తెలుగు సాహిత్యంలో గొప్ప రచయిత్రి. వీరు 1947 ఏప్రిల్ 26 వ తేదీన ఏలూరు సమీపంలోని చింతపల్లి గ్రామంలో జన్మించారు. ఆమె తన రచనలు అన్నింటిని సామాన్య పాఠకులకు చేరే విధంగా సులభ శైలిలో రాశారు.తెలుగు సాహిత్యంలో గొప్ప స్థానాన్ని అలంకరించుకున్న డి.సుజాతాదేవి అనేక రచనలు, వివిధ సాహిత్య ప్రక్రియల్లో చేశారు. ఆమెకు సంబంధించి మూడు కథా సంపుటాలు, మూడు పాటల పుస్తకాలు, ఒక గేయ కావ్యం, రెండు పాటల కేసెట్లు వెలువడ్డాయి. బాల సాహిత్యంలో మూడు నవలలు, కొన్ని వ్యాసాలు అచ్చయ్యాయి. వయోజన విద్య కోసం పది పుస్తకాలు వచ్చాయి. NCERT నుంచి 'అందరం ఒకటే ' పాటల పుస్తకానికి(1985), 'సుజలాం సుఫలాం' బాలల నవలకు (1989)లో జాతీయ స్థాయి బహుమతులు లభించాయి. 'డాక్టర్ కొకొరొకో' అనే బాలల లఘుచిత్రానికి ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నంది అవార్డును 1986లో అందుకున్నారు. విస్తృతమైన సాహిత్యాన్ని వివిధ ప్రక్రియాల్లో సృజించారు. సుమారు 25 వరకూ పుస్తకాలు ముద్రించారు. ఎన్నో రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి బహుమతులు అందుకున్నారు. ఆమె కలం నుంచి వెలువడిన 'ఆటలో అరటిపండు' కథా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. 'ఆటలో అరటిపండు' కథా సంపుటిలో మొత్తం 25 కథలున్నాయి 'ఆటలో అరటిపండు' అనే కథలో పిల్లలు స్నేహంతో ఆడుకుంటారు. అప్పుడప్పుడు పోట్లాడుకుంటారు. మళ్లీ అవన్నీ మరిచిపోయి వెంటనే ఆట మొదలు పెడతారు. పెద్ద వాళ్లేమో పిల్లలు పోట్లాడుకుని ఇంటికి వస్తే అది చూసి బెంబేలెత్తిపోతారు. ఈ కథలోని ఇతివృత్తం అదే. సాయిని వాళ్ల అమ్మ ముద్దుగా పండు అని పిలుచుకుంటుంది. ఎందుకంటే అమ్మాయి హసీనా ఆటలో కొట్టిందని ఏడ్చుకుంటూ వస్తే, పండు వాళ్ల అమ్మ మాధవికి కోపం వస్తుంది. అంతలోనే హసీనా తల్లి రజియాతో ఘర్షణ పడుతుంది. అంతకు ముందు వాళ్లిద్దరూ మంచి స్నేహితులు. తన కొడుకు సాయిపండు మట్టి అంటిన బట్టలతో, చిన్న చిన్న దెబ్బలు తగిలించుకుని ఏడ్చుకుంటూ ఇంటికి వస్తాడు. మాధవి, హసీనా తల్లియైన రజియాతో గొడవ పడుతుంది. అక్కడే ఉన్న ఇంటి పని మనిషి (ఇద్దరికి) నాగమణి సర్దిచెబుతూ పిల్లల స్వభావం ఎలా ఉంటుందో ఇద్దరు తల్లులకు ఇలా చెబుతుంది. 'పిల్లలు అప్పుడే పోట్లాడుకుంటారు.. అప్పుడే మాట్లాడుకుంటారు. 'అలా పోట్లాడుకోవడం కూడా ఒక ఆటే అక్కడే అన్నీ మరిచిపోయి ఆడుకుంటున్న పిల్లలను చూపిస్తూ... చూడండి ఎలా కిలకిల నవ్వుతున్నారో.. నాగమణి చెప్పిన మాటలు నిజమేనని అర్థం చేసుకుని ఒకరికొకరు ఆప్యాయంగా మాట్లాడుకోవడం ప్రారంభిస్తారు. పిల్లలకు ఆటలంటే ప్రాణం. వాళ్లను బంధించడం కంటే స్వేచ్ఛగా వదిలి వేస్తూనే వాళ్లప్రవర్తనను పరిశీలించాలి. పిల్లల మీద మన ఆలోచనలు రుద్దకూడదని 'కాసేపు ఆడుకోవద్దా' అనే గల్పిక కథ తెలియజేస్తుంది.. తోబుట్టువుల మధ్య ఏర్పడే ద్వేషాలను ఎలా నివారించాలో...'నేనిప్పుడు పెద్దయ్యాను'.. కథ నిరూపిస్తుంది. అంగవైకల్యం ఉన్న వారి మీద చూపాల్సింది..జాలి కాదని సానుభూతితో కూడినప్రోత్సాహమని..'అయ్యో పాపం అనకండి'లో చూపించారు. పెద్దల గురించి పిల్లల ముందు ఎలాంటి వ్యాఖ్యానాలు చేయకూడదో 'అమ్మకు మార్కులెన్ని' కథ తెలుపుతుంది. ఎవరైనా మనకు మేలు చేసినప్పుడు కృతజ్ఞత చూపడం, సంతోష పడడం, ఆ సంతోషాన్ని వాళ్లకు తెలియజేయడం, మనం కూడా వాళ్లకు ఏమైనా చేయాలనుకోవడం, ఇవన్నీ మన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఆనందంగా, ఆహ్లాదంగా ఉంచుతాయి. పిల్లలకు మంచి అలవాట్లు ఏర్పడాలి. అవన్నీ పెద్దల నుంచే చూసి అనుకరిస్తారు. పెద్దల నడవడికను పరిశీలిస్తారు. పెరిగిన వాతావరణం, తల్లిదండ్రుల ప్రవర్తన, తల్లిదండ్రులు ఒకరినొకరు చులకన చేసుకుంటే పిల్లలకు ఇద్దరి మీద గౌరవం ఉండదని 'అబద్ధం ఆడితే ఏమవుతుంది' అనే కథ ద్వారా సందేశం ఉంది. తన సాహితీ ప్రయాణంలో విశిష్టమైన రచనలతో ప్రత్యేక ముద్ర వేసి తెలుగు సాహిత్యం లో చిరస్థాయిగా నిలిచిపోయిన సుజాతాదేవి ఇటీవల (ఆగస్టు 4 20240) మృతిచెందారు. ఆమెకు ఘన నివాళులర్పిస్తూ..

# పిడికెడంత జీవితం

"ఎన్ని మహాయుగాలు యాతనపడి
ఎన్ని మహాప్రళయాలు దాటుకుని
విశ్వం తన ఆకృతి చెక్కుకుందో..
ఎన్ని యుగాలు పోగేసుకుని
ఎన్ని విలీన విస్ఫోటనాలతో
భూమి తన రూపాన్ని దిద్దుకుందో..
ఎన్ని సహస్రాబ్దాల కలగా
ఎన్ని సంవేదనల జతగా
వసంతం ఇక్కడకొచ్చి వాలిందో..
నీవు అడుగు పెట్టడానికి ముందే
జరిగిన అనంతకోటి పరిణామాల్లో
మనుగడ కోసం నీవు చేసిన పోరాటం
అస్తిత్వం కోసం నీవు పడ్డ ఆరాటం
ఆవగింజలో అనంతపరిమాణమే
నువ్విక్కడకు రాకముందే
సూర్యుడు సముద్రాన్ని చుంబించాడు
చందమామ కొలనులో స్నానించాడు
పర్వతాలు మునుల్లా తపస్సు చేశాయి
అడవి అధరాల్లో గాలి వేణువై పాడింది
నదులు నాట్యమాడాయి
పక్షులు పాటపాడాయి
విశ్వం నీతోనే ఆరంభమైనట్లు
సృష్టికి ప్రతిసృష్టి నీకే సాధ్యమంటూ
ఎందుకు నీకీమిడిసిపాటు
గట్టిగా రాస్తే నీ చరిత్ర సమస్తం
ఒక్కటంటే ఒక్క వాక్యం కాదు
నీ ఉనికి ఊరపిచ్చుకంత
ఊపిరి ఉఫ్ మంటే రాలిపోయేంత
సకలచరాచర సృష్టిలో
నీ చావుపుట్టుకలు గణించాల్సిన
విషయాలేమాత్రమూ కానేకావు
సృష్టిధర్మాన్నీ మానవవిలువల్నీ
కాపాడడమే నీ కర్తవ్యమనీ
ఇంకెప్పుడు తెలుసుకుంటావ్
ఋతువులు సృష్టించగలవా
సముద్రాలు తవ్వగలవా
గాలిని ఆపగలవా
పర్వతాలు నిర్మించగలవా
కులమతాల పాకుడురాళ్ళపై
ఇంకెంతకాలం జారుతావు
అసమానతల గీటురాళ్ళు
ఇంకెంతకాలం గీసుకుంటావు
క్షణంలో కూలి కుళ్ళిపోయే
నీ తనువుకెందుకింత అహం
మరునాడే మట్టికలిసే దేహంపై
ఎందుకింత వ్యామోహం !!
ఈ నీటిబుడగ జీవితానికి
రాముడివి కానవసరంలేదు
రావణుడిలా మాత్రం మిగిలిపోకు.."!!

- తుల శ్రీనివాస్.!!
99485 25853



# వైవిధ్యమైన సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం చేనేత రంగం

## నేడు జాతీయ చేనేత దినోత్సవం


చేనేత రంగం మన దేశ సుసంపన్నమైన, వైవిధ్యమైన సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా ఉంది మరియు మన దేశంలోని గ్రామీణ మరియు పాక్షిక గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధికి ముఖ్యమైన వనరు. ఇది మహిళా సాధికారత గురించి నేరుగా ప్రస్తావించే రంగం, మొత్తం నేత కార్మికులు , అనుబంధ కార్మికులలో 70% మంది మహిళలు ఉన్నారు. ప్రకృతిలో పాతుకుపోయిన, ఇది కనీస మూలధనం, శక్తితో పర్యావరణ అనుకూల ఉత్పత్తి ప్రక్రియలను కలిగి ఉంది. ఫ్యాషన్ పోకడలు, వేగంగా మారుతున్న కస్టమర్ ప్రాధాన్యతలలో మార్పులకు అనుగుణంగా ఆవిష్కరణలకు సౌలభ్యాన్ని అందిస్తుంది.

1905 ఆగస్టు 7న ప్రారంభించబడిన స్వదేశీ ఉద్యమం దేశీయ పరిశ్రమలను, ముఖ్యంగా చేనేత కార్మికులను ప్రోత్సహించింది. 2015లో భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. మొదటి జాతీయ చేనేత దినోత్సవాన్ని 7 ఆగస్టు 2015న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెన్నైలో ప్రారంభించారు.దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు , కార్యక్రమాలతో జరుపుకుంటారు.

ఈ రోజు చేనేత కార్మికులను గౌరవిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థ,సంస్కృతిలో వారి పాత్రను గుర్తిస్తుంది. భారతదేశంలో చేనేత పరిశ్రమకు గొప్ప సాంస్కృతిక వారసత్వం ఉంది. క్లాసిక్ నమూనాలు, ప్రింట్లు లేదా క్లిష్టమైన డిజైన్‌లు అయినా, అవి తరం నుండి తరానికి అందజేయబడతాయి. ఆధునిక కస్టమర్ల డిమాండ్‌లకు అనుగుణంగా ఆధునిక వివరణలను రూపొందించడం ద్వారా భారతీయ కళాకారుల సంఘం కళను సజీవంగా ఉంచే పని చేసింది. జాతీయ చేనేత దినోత్సవం పరిశ్రమ యొక్క ప్రాముఖ్యతను కూడా హైలైట్ చేస్తుంది. దానిలో ఉపాధి పొందుతున్న వారికి అధికారం ఇస్తుంది. అత్యద్భుతమైన పనిని సృష్టించేందుకు అవిశ్రాంతంగా పని చేస్తున్న నేత కార్మికుల పట్ల మా అభినందనలు, మద్దతును తెలియజేయడానికి ఈ రోజు ఒక కీలకమైన అవకాశాన్ని అందిస్తుంది.

సస్టైనబుల్ ఫ్యాషన్ ఇటీవలి కాలంలో ఫ్యాషన్ రంగంలో హాట్ టాపిక్‌లలో ఒకటి. దీనికి సహకరించడంలో, ఈ సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవం యొక్క థీమ్ "సుస్థిరమైన ఫ్యాషన్ కోసం హ్యాండ్లూమ్స్". ఇది చేనేత నేయడం యొక్క ప్రాముఖ్యతను పర్యావరణ అనుకూల ప్రక్రియగా మరియు యంత్రంతో తయారు చేసిన బట్టలకు స్థిరమైన ప్రత్యామ్నాయంగా నొక్కి చెబుతుంది.

జాతీయ చేనేత దినోత్సవానికి మూడు ప్రధాన ప్రాధాన్యతలు ఉన్నాయి. మొదటిది, ఈ రోజు భారతదేశంలో శతాబ్దాల నాటి చేనేత సంప్రదాయాన్ని గుర్తుచేస్తుంది. భారత ఆర్థిక వ్యవస్థకు చేనేత కార్మికుల గణనీయమైన సహకారాన్ని గుర్తించడానికి ఇది ఒక సందర్భం. చివరిది కానీ, జాతీయ చేనేత దినోత్సవం స్థిరమైన ఫ్యాషన్‌ని ప్రోత్సహిస్తుంది, ఎందుకంటే ఈ వస్త్రాలు సహజమైన ఫైబర్‌లు మరియు సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించి పర్యావరణంపై తక్కువ ప్రభావాన్ని చూపుతాయి.



- ఏలే మహేష్ నేత
సీనియర్ జర్నలిస్ట్, కరస్పాండెంట్
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర దిన పత్రిక
సెల్ .9705646377

# ఆచార్యా.. తెలంగాణ నిను మరువదయ్యా!



## రాష్ట్ర వ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు

## స్ఫూర్తి చాటే ప్రసంగాలు.. ఘనంగా నివాళులు..

తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తిప్రదాత, తెలంగాణ జాతిపితగా గుర్తింపు పొందిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. వివిధ రాజకీయ పక్షాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఊరూరా.. వీధివీధినా జయశంకర్‌ను స్మరించుకున్నారు. ఆయన చేసిన కృషిని, స్ఫూర్తిని గుర్తుచేస్తూ వక్తలు ప్రసంగించారు. ఆచార్య జయశంకర్ అమర్ రహే అన్న నినాదాలు ఊరూరా మార్మోగాయి.

### తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించారు



**విశ్వంభర, మెట్‌పల్లి:** మెట్ పల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంపు లో గల నీటి పారుదల ఆయకట్టు శాఖ కార్యాలయంలో ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలను ఈ ఈ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావంకోసం అహర్నిశలు కృషిచేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని తోటి ఉద్యోగులతో జరపడం సంతోషంగా ఉందని అన్నారు కార్యక్రమంలో డీఏఓ విజయేందర్, ఈఈ అరుణ్, తిరుమల్, టీఎన్జీవోల మెట్ పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి తిరునగర శ్రీనివాస్ స్వామి, ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రజల గుండెల్లో నిలచిపోయారు..

**విశ్వంభర భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలచిపోయారన్నారు. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఉపాధ్యాయుడి నుంచి ఉద్యమకారుడి వరకు ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారన్నారు. భవిష్యత్తు తరాలు ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను నుర్శంగా తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ.నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొమాస నరేష్, జిల్లా కమిటీ సభ్యులు స్వామి ,ఎస్సీ బాయ్స్ ఎస్ఎంఎస్ హాస్టల్ కమిటీ సభ్యులు అభిరాం, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



### జయశంకర్ సర్ సేవలు చిరస్మరణీయం

**విశ్వంభర భూపాలపల్లి:** ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని భూపాలపల్లి డిఎస్పీ ఏ.సంపత్‌రావు అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డిఎస్పీ సంపత్ రావు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించడమే ప్రజలు ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని డిఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ రత్నం, సీసీ ఫసియొద్దీన్ జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది

**విశ్వం భర, చివ్వెంల:** చివ్వెంల మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను జరిపారు. ఎంపీడీవో సంతోష్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుడి నుంచిమహొపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణ దిక్సూచిగా నిలిచారని తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన జయశంకర్ సేవలను భావితరాలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ డెంట్ విజయలక్ష్మి, ఎంపీ ఓ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తొలి దశ ఉద్యమానికి ఊపిరి.. మలిదశ ఉద్యమానికి దిక్సూచి

**విశ్వంభర భూపాలపల్లి:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయని, రాష్ట్ర ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని వారి సేవలు మరువలేనివని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ... మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు. రాష్ట్ర ఏర్పాటులో ఆయన కృషి మరువలేనిదని, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆచార్య జయశంకర్ సేవలు నేటి తరానికి తెలియచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ పాత్ర తెలంగాణ యావత్తు సమాజం ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుందని ఆయన తెలిపారు. జయశంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో చక్కటి ప్రావీణ్యం ఉందని తెలిపారు. స్వరాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుని ఆశయాలు సాధనకు మనమంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### జీవితాన్ని అంకితం చేశారు

#### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**విశ్వంభర, వికారాబాద్:** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి జిల్లాఅదనపు కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని అన్నారు. ఈ కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్, జిల్లా అధికారులు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఆత్మకూరులో ఘనంగా నివాళులు

**విశ్వంభర , ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల పరిషత్ కార్యాలయంలో, మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల పరిషత్ లో సూపరింటెండెంట్ వెల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టీఏ జే యాదిరెడ్డి, సీఓ సిహెచ్ నరేష్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, బిల్ కలెక్టర్ సుదర్శన్, స్థానికులు తవిటి అచ్చయ్య , గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. తిమ్మాపురం గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఎన్ శిరీష, ఉపాధి హామీ ఏఫ్ఏ, అంగన్వాడీ టీచర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

**విశ్వంభర, వికారాబాద్:** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సంకల్ప్ విద్యాపీఠం డైరెక్టర్ ఎం ధనశెట్టి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న సంకల్ప్ విద్యాపీఠం పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ 90 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



### సమాజాన్ని చైతన్యపరిచారు

**విశ్వంబర కరీంనగర్:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రం లోని కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీసీఆర్ బి ఏసీపీ విజయ్ కుమార్ యశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఓ ఏవో మునిరామయ్య, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి లు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రో. కొత్తపల్లి జయశంకర్ గారు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకోసం కృషి చేయడమే గాక , తెలంగాణ సమాజంలో చైతన్యం కలిగించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ అధికారులతో పాటు, సీపీఓ కు చెందిన మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### మెట్‌పల్లిలో జయశంకర్ విగ్రహావిష్కరణ

**విశ్వంభర, మెట్ పల్లి:** మెట్ పల్లి పట్టణంలో కొత్త బస్టాండ్ వద్ద ప్రొఫెసర్ కొత్తపల్లి మంగళవాకరం జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జగిత్యాల జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ ఛైర్మన్ రానా వేణి, సుజాత సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ బి. చంద్రశేఖర రావు, మాజీ ఎంపీపీ మారుసాయిరెడ్డి, కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు, విశ్వకర్మ సంఘ నాయకులు పాల్గొన్నారు



### ఉద్యమానికి దివిటీ ఆచార్య జయశంకర్: శ్రీనివాస్ గుప్త

**విశ్వంబర, ఎల్బీనగర్:** ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని టి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మంగళవారం ఎల్ బి నగర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తొలి విడత పోరాటానికి, మలి విడత సమరానికి మధ్య వారధిగా నిలిచి తెలంగాణ సాధన ఉద్యమానికి అయిదు దశాబ్దాలు మార్గదర్శనం చేసిన దివిటీ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సల్వా చారి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



### వెల్జాల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

**విశ్వంభర, తలకొండపల్లి:** తెలంగాణ సాధనే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను వెల్జాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాస్ మూర్తి, మల్లెకిడి అంబాజీ, మాజీ ఉపసర్పంచులు బి. నర్సింలు, ఎం. ఏ.అజీజ్ , మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బాస్, నాయకులు సి. వెంకటరెడ్డి, పి.అశోక్ పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా రంగా రెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ హల్ లో మంగళవారం చిత్రపటానికి సీనియర్ అడ్వకేట్ జిల్లా రమణ రావు తో కలసి పూలమాలవేసి నివాళులర్పిచిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, అడ్వకేట్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్.

– విశ్వంభర, ఎల్బీనగర్



**విశ్వంభర, మహదేవ్‌పూర్:** జయశంకర్ భూపాలపల్లి మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ ఛైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, అయుబుద్దీన్ తదితర అధికారులు, నాయకులు పాల్గొన్నారు



## రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్**

**విశ్వంభర, వికారాబాద్:** రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా తాగు నీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగు పర్చాలని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణ అభివృధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌లతో కలిసి పూడూర్ మండలం మీర్జా పూర్ గ్రామం "స్వచ్ఛదనం -పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల, సోమన్ గుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పచ్చదనం, వాతావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటాలని, రోగాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఎక్కడా పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, శుద్ధి చేసిన తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రతిరోజు పరీక్షించాలని సూచించారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయిస్తూ నీటిని క్లోరినేషన్ జరిపించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీరు పోసి వాటిని సంరక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్‌డిఎ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్ , సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ పాండు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు జగదీశ్‌కు పుట్టినరోజు సందర్భంగా గజమాల వేసి శుభాకాంక్షలు తెలుపుతున్న యూనియన్ నేతలు డాక్టర్ ఎస్. ఎం హుస్సేని ముజీబ్, విక్రమ్ కుమార్, కె ఆర్ రాజ్ కుమార్, తదితరులు.
**-విశ్వంభర, బషీర్‌బాగ్**

## టూ వీలర్ మెకానిక్స్, ఆటో మొబైల్స్ యూనియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



**విశ్వంభర, వనస్థలిపురం :** వనస్థలిపురంలోని ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం వనస్థలిపురం టూ వీలర్ మెకానిక్స్, ఆటోమొబైల్స్ యూనియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సంఘాన్ని వనస్థలిపురం, బి.ఎన్. రెడ్డి, బాగ్యలత, హయత్ నగర్ సాగర్ కాంప్లెక్స్ ఆటో మొబైల్స్, టూ వీలర్ వారు అందరు పాల్గొని నూతన కార్యవర్గ సంఘాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులుగా దూదిపాల అరవింద్‌రెడ్డి, సెక్రెటరీగా ఎండీ మోయిన్, వైస్ ప్రెసిడెంట్‌గా కే అజయ్, ట్రెజరర్‌గా నరేందర్ రెడ్డి, ముఖ్య సలహాదారుగా దామోదర్ గౌడ్, ఆర్గనైజేషన్ సెక్రెటరీగా డీ నరసింహ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రసాద్, జాయింట్ సెక్రెటరీగా నవీన్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌గా లింగస్వామి, సురేందర్ ముజీబ్, షరీఫ్, గణేష్, ఎస్ లింగస్వామిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని, ఈ యూనియన్‌ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని తెలిపారు.

## విప్లవకారుడు గద్దర్‌కు నివాళి



**విశ్వంభర, మహదేవపూర్ :** జయశంకర్ భూపాల పల్లి అలుపెరుగని ప్రజాయుద్ధ నౌక గద్దర్ అని ఎమ్మార్పీఎస్ కాటారం మండలాధ్యక్షుడు బెల్లం పల్లి సురేష్ అన్నారు. గద్దర్ వర్ధంతిని పురస్క రించుకుని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సామాజిక విప్లవానికి నాంది పలికిన విప్లవకారుడు గద్దర్ అని కొనియాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, కోట రాజబాబు,ఆకుల శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా చూడండి

**ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్**

**విశ్వంభర, కరీంనగర్ :** వాతావరణ మార్పుల కారణంగా డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేకాధికారి అర్.వి. కర్ణన్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ తో పాటు ఆయా శాఖల అధికారులతో చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ప్రతి సబ్ సెంటర్ లో ర్యాపిడ్ టెస్టులను నిర్వహించాలని, అదే విధంగా ప్రతిరోజు ఫీవర్ సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, పాథాలజీ కేంద్రాల ద్వారా నిర్ధారించే డెంగ్యూ కేసుల గురించి తెలుసుకోవాలన్నారు. రోగుల కోసం అవసరం మేర రక్తాన్ని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మంచినీటిని ఎప్పటికప్పుడు పరీక్షించాలని సూచించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసేలా ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అంతకు ముందు కోర్టు వద్ద




మంచినిటి ట్యాంకు వద్ద నీటి సరఫరా లో లెవల్, హై లెవల్, గ్రావిటీ వివరాలను మేయర్ ద్వారా తెలుసుకుని, క్లోరోస్కోప్ ద్వారా ట్యాంకులోని నీటిని సాంద్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ వై. సునీల్ రావు, డిఆర్డిఓ శ్రీధర్, డిపిఓ రవీందర్, జిల్లా వైద్యాధికారి సుజాత, డిప్యూటి కమీషనర్ స్వరూపారాణి, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ సువార్త, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సు బోల్తా చిన్నారులకు గాయాలు



**విశ్వంభర, రాజేంద్రనగర్ :** హైదరాబాద్ నగర పరిధి కాటేదాన్‌లో ఓ ప్రైవేటు పాఠశాలలో బస్సు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో పలువురు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్కూల్ యాజమాన్యం పిల్లలను సమీపంలోని ఆసుపత్రికి తరలించి.. చికిత్స అందిస్తున్నది. బస్సు బోల్తాపడిన సమయంలో బస్‌లో దాదాపు 40 మంది వరకు విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తున్నది. ఘటనలో 30 మంది విద్యార్థులకు గాయాలయ్యాయని సమాచారం. ఇందులో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. బస్ బోల్తాపడడానికి కారణం బ్రేక్ ఫెయిల్ కారణమని, దాంతోనే అదుపుతప్పి బోల్తాపడినట్లు స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## చుండూరు దళిత మృతవీరుల ఆశయాలను సాధించాలి




**విశ్వంభర, మహబూబ్‌నగర్ :** మహబూబ్‌నగర్ పట్టణంలోని సిపిఐ భవన్‌లో మంగళవారం కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో చుండూరు దళిత మృతవీరులు, గద్దర్,జహీర్ అలీఖాన్‌ల సంస్మరణ సభ నిర్వహించారు. ఆ సభకు జె.చక్రవర్తి, కెఎఎన్‌పీఎస్ నాయకులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కేవై రత్నం హాజరై మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్యం రాను రాను కుంచించుక పోతుందన్నారు. పార్లమెంట్, అసెంబ్లీలలో చర్చ లేకుండా చట్టాలు చేస్తున్నారని, ఆ చట్టాలు ప్రజల హక్కులను కాలరాచేవిధంగా ఉంటున్నాయన్నారు. కారంచేడు, చుండూరు, వెంపెంటలలో దళితులను ఊచకోత కోశారని, అప్పుడే కాదు నేడు కూడ దళితులు, ఆదివాసీలు, మహిళలు, మైనార్టీలపై దాడులు నిత్యం జరుగుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం గత దశాబ్ద కాలంగా ప్రతిపక్షపార్టీలను కూడా లేకుండా చేయాలని చూస్తుందన్నారు. పేదల ఆస్తులను దోచి అంబానీ అదానీల సంపదను విపరీతంగా పెంచుతున్నారన్నారు. ప్రజాస్వామ్యం నేడు బతికి బట్ట కట్టాలంటే ప్రజలు, ప్రజాస్వామిక వాదులు చెడును సహించడం కాకుండా ప్రతిఒక్కరూ ప్రశ్నించిడం మొదలు పెట్టాలన్నారు. అప్పుడే ప్రజాస్వామిక ఫలాలు అందరికీ అందుతాయన్నారు. కార్యక్రమంలో టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఖలీల్, కేఏఎన్‌పీఎస్ నాయకులు బండారి లక్ష్మయ్య, ఎమ్మార్‌యూపిఎస్ నాయకులు మహ్మద్ అనీఫ్, టిపిఎఫ్ నాయకులు బుచ్చారెడ్డి, చైతన్య మహిళా సంఘం నాయకురాలు శ్రీదేవి, సావిత్ర భాయి పూలే, మహిళా సంఘం నాయకురాలు సరోజన, అంబేద్కర్ సంఘం నాయకులు గౌరగల్ల కృష్ణ, రైతు సంఘం నాయకులు ఉచ్చొల్ల రామచంద్రయ్య, బండారి మల్లేష్, తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు కె.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మన్నార్ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు



**విశ్వంభర, ఘట్‌కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో ఎంతో ప్రసిద్ధిగాంచిన మన్నార్ రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారం భమయ్యాయి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త లక్ష్మ ణాచార్యుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా శ్రావణమాసం మొదటివారంలో జరిగే మన్నార్ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది కూడా భక్తులకు కనువిం దు చేయనున్నాయి. బుధవారం అశ్వ వాహన సేవ, గురువారం రంగనాయక స్వామి కళ్యాణోత్సవం, శుక్రవా రం దివ్య విమాన రథోత్సవం, శనివారం మహా పూర్ణహుతి చక్రతీర్థం, ఆదివారం స్వామివారి ఘటాభి షేకం జరుగుతాయని లక్ష్మణాచార్యులు తెలిపారు ఈ బ్రహ్మోత్సవాలకు ఎదులాబాద్ గ్రామ ప్రజలే కాకుండా రాజకీయ నాయకులు, హైదరాబాద్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ఆయన తెలియజేశారు..




## గంజాయి స్వాధీనం.. ఇద్దరి అరెస్టు

**విశ్వంభర, మెట్‌పల్లి:** మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాలలో పోలీసులు మంగళవారం ఉదయం ఇద్దరు వ్యక్తుల నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వారి నుంచి రూ.5 వేల విలువగల గంజాయిని, మోటార్‌సైకిల్, మెబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించినట్లు మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఇకనుంచి మెట్ పల్లి, కోరుట్ల పట్టణ, పరిసర ప్రాంతాలలో ఎవరైనా గంజాయిని సరఫరా చేసినా, అమ్మినా, సేవించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. గంజాయిని పట్టుకున్న సిబ్బందిని అభినందించారు.

## నారాయణపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**విశ్వంభర, నారాయణపూర్:** నారాయణపురం మండల కేంద్రంలో నార్కట్‌పల్లి కిమ్స్, హాస్పిటల్ శంకరానంద స్వామీజీ, స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నారాయణపురం ఎస్ఐ జగన్, ముఖ్యఅతిథిగా వచ్చి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ యజమాని చిలివేరు అంజయ్య, సికిలమెట్ల నరేష్, నారాయణపురం సెక్రటరీ నరేష్, వైద్యులు శివ,రంజి,శ్రీదేవి, సుమల, మనిషా, అఖిల్, విష్ణు, కిషోర్,వీఆర్వో సందీప్, శశికాంత్, సతీష్, వెంకటేష్, పవన్ గాలయ్య, జాను పాల్గొన్నారు.

## ట్యాంకులు శుభ్రం చేయించిన అధికారులు

**జయశంకర్ భూపాలపల్లి:** స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మహాదేవపూర్, పలివెల మండలాల్లోని తాగునీటి ట్యాంకులు క్లోరినేషన్ చేసి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యాధులపై అవగాహన

**విశ్వంభర, మహదేవపూర్ :** జయశంకర భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో వారానికి రెండు రోజులు డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సూరారంలోని ఎస్సీ వాడను వైద్య ఆరోగ్య సిబ్బంది సందర్శించి ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ విజిటర్ సమ్ము, సత్యనారాయణ, కనకదుర్గ, శైలజ, ఉపాధ్యాయురాలు పద్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# సత్కారాలతో మరింత బాధ్యత

## సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తా : మాజీ ఛైర్మన్ రవీందర్ రెడ్డి

**విశ్వంభర ,ఎల్బీనగర్ :** సత్కారాలతో మరింత బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు మరింత విస్తృత పరిచి సమాజంలోని నిరుపేదలకు అండగా ఉంటానని షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రవీందర్ రెడ్డి అన్నారు. ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ పార్కులో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పుష్పలత రెడ్డి ఆధ్వర్యంలో రవీందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో భాగంగా వాకర్స్ అసోసియేషన్కు దాదాపు 20 కుర్చీలు, కార్పెట్లను అందజేసినట్లు చెప్పారు. అనంతరం పుష్పలత రెడ్డి మాట్లాడుతూ రెగట్టే నరసింహా రెడ్డి వాటర్ ఫిల్టర్ , భిక్షం రెడ్డి ఒక సంవత్సరం పాటు ఉచితంగా ఫిల్టర్ వాటర్ డొనేట్ చేయడంతో వారందరిని సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రాఘవ రెడ్డి , ముప్పిడి లింగస్వామి గౌడ్, పగిల్ల భూపాల్ రెడ్డి ,సతీష్ గౌడ్, దయాకర్ రెడ్డి, రఘువీర్, యాదయ్య , శ్రీనివాస్, శంకర్ రావ్, శంకరయ్య, సుధాకర్ గుప్తా, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, మంచుకొండ సురేందర్ గుప్తా ,మహిళాలు పాల్గొన్నారు.



### పాఠశాల దశలోనే నాయకత్వ లక్షణాలు

# పెంపొందించుకోవాలి

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సోమనాథ్

**విశ్వంభర, ఎల్బీనగర్:** విద్యార్థులు పాఠశాల దశలు నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సోమనాథ్ అన్నారు. మంగళవారం ఎల్బీనగర్ లోని నారాయణ పాఠశాలలో జరిగిన నాయకత్వ లక్షణాలపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ఏజీఎం హేమంబార్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి మంచి క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. సమాజ సేవ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పిస్తూ ఓటింగులో గెలుపొందిన వారిని విజేతలుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిప్రసాద్, ఏడి నరేష్, రాష్ట్ర కోఆర్డినేటర్ శివరంజని, అర్ ఐ రవి ప్రసాద్, ఏవో రాధ, రీజినల్ సాఫ్ట్ స్కిల్ హెడ్ రవితేజ, నంద కిషోర్, వైస్ ప్రిన్సిపల్ సంధ్య, తార తదితరులు పాల్గొన్నారు.

### నందు ఆర్మీ అకాడమీ ఆధ్వర్యంలో

# ఉచిత మెడికల్ క్యాంపు



**విశ్వంభర, ఎల్బీనగర్ :** దిల్సుఖ్నగర్లోని తమ సంస్థలో మంగళవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు నందు ఆర్మీ అకాడమీ ఛైర్మన్ నందు లాల్ నాయక్ తెలిపారు. పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఫిజికల్ ఈవెంట్లలో అర్హత సాధించిన తర్వాత వారికి వైద్యపరీక్షలు ఉంటాయని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తాము నిర్వహించే క్యాంప్ ద్వారా ముందే తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ క్యాంపులో సుమారుగా 200 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. నందు ఆర్మీ అకాడమీలో ఎస్ ఎస్ సి, జి డీ, అర్ పీ ఎఫ్, సీ పీ ఓ, టి ఎస్, ఏపీ, ఫిజికల్ ట్రైనింగ్ మొదలవుతుందని, ఆసక్తిగల విద్యార్థులు అకాడమీలో చేరొచ్చని ఆయన సూచించారు.

### త్వరలో గ్రేటర్ హైదరాబాద్

# వంజరి సంఘం కార్యవర్గ విస్తరణ

**విశ్వంభర, హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ వంజరి సంఘం (రిజిస్టర్ )కార్యవర్గాన్ని విస్తరిస్తున్నామని అఖిల భారత వంజరి సేవా సంఘం జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు సాల్వేర్ కృష్ణ, తెలంగాణ వంజరి సేవా సంఘం అధ్యక్షుడు ఎదుగాని శంకర్ నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 17 తర్వాత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని ప్రాంతాలు అని వర్గాలు విద్యావంతులు మేధావులు వివిధ పార్టీలలో క్రియాశీలకంగా ఉన్న వారితో కలిపి ఈ కమిటీని విస్తరిస్తామని ఇందుకోసం కార్యవర్గ సభ్యుల ఎంపిక విధివిధానాలు కార్యాచరణ తదితర అంశాలు నిర్ణయించడానికి దాత్రిక ధర్మరాజు ఎదుగని హరినాథ్ పోత్నాక్ (పిట్టల )అంజయ్యలకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు వారు తెలిపారు. రిజర్వేషన్ల కార్యాచరణలో వివిధ రిజిస్టర్ సంఘాలతో ఏర్పడిన జేఏసీకి అనుబంధంగా ఈ కమిటీ పని చేస్తుందని వారు వివరించారు.

గ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలే ఇప్పుడు ప్రజల పాలిట మృత్యు సింహాలుగా మారుతున్నాయి. విశ్వాసానికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచే కుక్కలు ఇప్పుడు దాడులు చేస్తున్నాయి. చింతపల్లి మండలంలోని గ్రామాలలో ఒకవైపు పారిశుద్ధ్యం పేరుకుపోవడంతో దోమలతో సతమతమవుతున్న మండల ప్రజలు ఇప్పుడు శునకాలతో హడలెత్తుతున్నారు.మండల వ్యాప్తంగా 34 గ్రామ పంచాయతీలు ఉండగా, ప్రతి గ్రామంలో సుమారు 100 నుంచి 150 వరకు వీధి కుక్కలు ఉన్నాయి. గ్రామాల్లో స్వేచ్ఛగా స్వైర విహారం చేస్తూ, కనబడినవారిపై దాడి చేస్తుండడంతో ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది.



# కుక్కలున్నాయి పిక్కలు జాగ్రత్త

- మండల వ్యాప్తంగా 'భౌ'భోయ్ కుక్కలు
- ప్రజలను బెంబేలెత్తిస్తున్న గ్రామ సింహాలు
- వీధిల్లోకి రావాలంటాలనే జడుసుకుంటున్న జనాలు
- వీధి కుక్కల బెడద తప్పేది ఎప్పుడంటున్న ప్రజలు
- ప్రజలపై దాడులు చేస్తూ దడ పుట్టిస్తున్న శునకాలు
- గ్రామాలను గాలికి వదిలేసిన స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు

**విశ్వంభర, చింతపల్లి :** జనవరి నుంచి జులై నెల వరకు చింతపల్లి, మాల్(వీటీ నగర్) పీహెచ్సీలలో కుక్కకాటుకు గురైన బాధితుల సంఖ్య సుమారు 300 కాగా అధికంగా గ్రామాల వారీగా మాల్ (గొడకొండ్ల)లో 60, చింతపల్లిలో 45, కుర్మేడులో 30, ఘడియ గౌరారంలో 26, వింజమూరులో 28, పోలేపల్లిలో 20, మల్లారెడ్డిపల్లిలో 09, నసర్లపల్లిలో 09 చొప్పున కేసులు నమోదు అయ్యాయి.

**స్వేచ్ఛగా శునకాల సంచారం..**

గ్రామీణ ప్రాంతాల్లో కుక్కల బెడద అధికంగా ఉంది. మండలంలోని కిష్టరాయినిపల్లి, గొడుకొండ్ల (వీటీ నగర్), చింతపల్లి, కుర్మేడు, కురంపల్లి, మధనాపురం, గడియ గౌరారం, నెల్వలపల్లి, వింజమూరు, పోలేపల్లి, మల్లారెడ్డి పల్లి గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కుక్క కాటుకు గురవుతున్న బాధితుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. కుక్కల సమస్యకు ప్రధాన నిలయంగా కిష్టరాయినిపల్లి గ్రామం నిలిచింది. తాజాగా ఆదివారం ఇదే గ్రామంలో కుక్కలు ప్రజలపై మూకుమ్మడిగా దాడి చేసి గాయపర్చేందుకు ప్రయత్నించాయి



**గ్రామాల్లో బయపడుతున్న జనం..**

కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జనం జంకుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వీధి దీపాలు సరిగ్గా లేకపోవడంతో కుక్కలు గుంపులు గుంపులుగా సేద తీరుతున్నాయి. పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారిపై కుక్కలు దాడికి పాల్పడుతుండటంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**మూగజీవాలపైనా దాడి..**

మండల వ్యాప్తంగా కుక్కల దాడిలో జనవరి నుంచి జూన్ మాసం వరకు పలువురి ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు మృత్యువాత పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. చింతపల్లి మండలంలో గత ఆరు నెలల వ్యవధిలో పశువులు, గొర్రెలు, మేకలపై కుక్కల దాడిలో కొన్ని మూగజీవాలు మృత్యువాత చెందటంతో పాడిపై ఆధారపడిన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

**పట్టించుకోని అధికార యంత్రాంగం..**

కుక్కల సంఖ్య పెరగకుండా వివిధ గ్రామాల్లో, పీహెచ్సీ పరిధిలో జంతు సంతాన నిరోధక కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదని విమర్శలు వస్తున్నాయి. శునకాల నియంత్రణకు జంతు సంతాన నియంత్రణ ప్రాజెక్టు కింద 50 శాతం నిధులను ప్రభుత్వం అందజేస్తుంది. మరో 50 శాతం నిధులను గ్రామ పంచాయితీల నుంచి సమకూర్చుకోని, వీధి కుక్కలకు టీకాలు వేయాల్సి ఉండగా, అధికారులు పట్టించుకోకపోవడంతో కుక్కల బెడద తీవ్రమైందని మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- ఈ నెలలోనే నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రారంభిస్తాము
- ఆగమ శాస్త్ర ప్రకారం భద్రకాళీ దేవస్థానం అభివృద్ధి
- టెక్స్టైల్ పార్కులో కంపెనీల ఏర్పాటు, ఉద్యోగ కల్పనపై సమీక్ష
- మారుమూల ప్రాంతాలలో వైద్య సేవలు
- వరంగల్ జిల్లా నగర అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**విశ్వంభర, వరంగల్ :** వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని తన కార్యాలయంలో మంగళవారం వరంగల్ నగర అభివృద్ధిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి సమీక్ష నిర్వహించారు. సుదీర్ఘంగా నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ, భద్రకాళి దేవస్థానం, మెగా టెక్స్ టైల్ పార్కు, వరంగల్ ఎయిర్ పోర్టు, నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ తదితర అంశాలపై చర్చించారు. అంశాలవారీగా అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ ను అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని, ప్రజలకు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ఎంపికలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకు అనుగుణంగానే పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో ఏ మాత్రం రాజీ పడకూడదని అన్నారు. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్ట్ ల కోసం రైతు సంతృప్తి చెందేలా మానవీయ కోణంలో భూసేకరణను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎయిర్ పోర్ట్ భూసేకరణ కోసం ఎయిర్ పోర్ట్ అథారిటి, ఆర్%డ%బి అధికారులతో సమావేశం కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన పనులను ఈ యేడాది డిసెంబర్ 31 వ తేదీ లోగా పూర్తి చేసేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. కాళోజీ కళాక్షేత్రం పనులను ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తి చేయాలని వచ్చే నెలలో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.చారిత్రాత్మక భద్రకాళీ దేవస్థానం అభివృద్ధి పనులను ఆగమ శాస్త్ర ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మాడవీధుల నిర్మాణంతో పాటు ఆలయం చుట్టూ రాతి బేస్మెంట్ నిర్మిస్తున్నట్టు తెలిపారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ టెక్స్ టైల్ పార్కులో ఇప్పటివరకు ఎంతమంది పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారు, ఎన్ని కంపెనీలకు ఎంత భూములను కేటాయించారు, ఎన్ని పరిశ్రమలు ప్రారంభయ్యాయి, ఎంతమందికి ఉపాధి కల్పించారు వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి తో సమావేశం ఏర్పాటు చేసి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సంపేట మెడికల్ కాలేజి లో అడ్మిషన్స్ ను ఈ ఏడాది నుంచే ప్రారంభించేలా చర్యలు తీసుకున్న వైద్య శాఖ అధికారులను మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి సమయం తీసుకుని ఈ నెల మూడవ వారంలో ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మారుమూల ప్రాంతాలలో పేదప్రజలకు వైద్య సేవలు అందేలా డాక్టర్లను అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా చొంగ్తును ఆదేశించారు. ఈ విషయంలో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖమ్మం, వరంగల్ మధ్యలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన భూమిని సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు వరంగల్ జిల్లా శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, కె.నాగరాజు, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా చొంగ్తు, రోడ్లు మరియు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, సీడీఎంఏ వి.పి. గౌతమ్ తో పాటు వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, సంబంధిత శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ల జారీపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం : టీఎస్‌జేయూ



**విశ్వంభర, భూపాలపల్లి:** పెద్ద పత్రికలతో సమానంగా చిన్న పత్రికలకు సైతం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని హైకోర్టు ధర్మాసనం తీర్పు ఇవ్వడాన్ని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్.జే.యూ) స్వాగతించింది. ఈ మేరకు మంగళవారం నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ఎన్‌యుజె(ఐ )అనుబంధ టీఎస్ జేయూ రాష్ట్ర నాయకులు పావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి జల్దీ రమేష్ లు మాట్లాడుతూ టీఎస్ జేయూ , టీజేజేఏసీల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రిడిటేషన్ల జారీ కోసం ప్రభుత్వం జారీ చేసిన 239 ఉత్తర్వులలో లోపాలను ఎత్తిచూపుతూ జీవోను రద్దు చేయాలని కోరుతున్న విషయం విదితమే అన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. చిన్న పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బి,సి,డి కేటగిరీలుగా విభజించడం సరైనది కాదని కోర్టు అభిప్రాయపడినట్లు వారు తెలిపారు. ఈ మేరకు ధర్మసనానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళి

**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి మాజీ గ్రంథాలయ డైరెక్టర్ వస్పుల జంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని, ఒక వ్యవస్థతో సమానమని అన్నారు. బీద ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఉంటుందని, ఉన్నతమైన లక్ష్యాల కోసం పరితపించి పనిచేసిన వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మెడికల్ అసోసియేషన్ పాపిశెట్టి రాము మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కేశవులు, చేనేత సంఘం నాయకులు గాజుల శీను, తల్లోజు రామకృష్ణ ,ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్, జంతుక యాదయ్య భీమయ్య కృష్ణ నాయక్ మల్లేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### భూపాలపల్లిలో గద్దర్ సంస్మరణ

**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భరత్ ఫంక్షన్ హాలులో మంగళవారం ప్రజా యుద్ధ నౌక గద్దర్ మొదటి వర్ధంతి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒక్కరికి కూడు,గూడు,నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొరంచపల్లి మాజీ సర్పంచ్ రవి, దేవేందర్, కమలాకర్, కోటి పాల్గొన్నారు.

# బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు



**విశ్వంభర, నారాయణపూర్:** రాయణపురం మండల వ్యాప్తంగా ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగన్ తెలిపారు. మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నవారిని మంగళవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఎస్సై జగన్ వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎవరైనా బెల్ట్ షాప్ నిర్వహిస్తే సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా. ఉంచుతామని తెలిపారు. బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేసిన సమయంలో ప్రజలు ఎవరు కూడా వారి తరఫున మాట్లాడడానికి స్టేషన్ కు రావద్దని కోరారు.

# గాజులరామారంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు గాజులరామారం సర్కిల్ పరిధి, దేవేందర్ నగర్ లోని సర్వే నంబర్ 329,342 లో గల ప్రభుత్వ స్థలాలలో వెలిసిన సుమారు 51 అక్రమ కట్టడాలను కూల్చి వేశారు. బాలానగర్ ఏసీపీ హనుమంతరావు సమక్షంలో సూరారం, జగద్గిరిగుట్ట సీఐలు భరత్ కుమార్, క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సుమారు వందమంది పోలీసుల భద్రత తో మూడు పొక్లెయిన్లను ఉపయోగించి అక్రమంగా నిర్మించిన గదులను నేలమట్టం చేశారు.

# అంబేద్కర్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో మంగళవారం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షులు మేరుగు లక్ష్మణ్ లఆధ్వర్యంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘ గ్రామ కమిటీ ఏర్పాటయింది. కాళేశ్వరం గ్రామ కమిటీ అధ్యక్షులు గా చకినారపు సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా గోర శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా లేతకారి చరణ్ దాస్ సహాయ కార్యదర్శిగా ఇనుముల సంతోష్ కోశాధికారిగా మేకల మహేష్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగాలను బెల్లంపల్లి రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మేకల సురేష్,బొల్లం కిషన్, రెవెల్లి సంతోష్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణవాయువునిచ్చే మొక్కలు నాటాలి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**విశ్వంభర, ఆమనగల్లు:** స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించి మానవాళికి ఉపయోగపడే మొక్కలు పెంచాలని, పర్యావరణం కలుషితం కాకుండా ప్రతీ ఒక్కరూ జాగ్రత్త వహించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం అమనగల్లు మండలం చింతలపల్లి గ్రామపంచాయతీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీడీఓ కుసుమ మాధురి. ఎంఆర్ఓ లలిత, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాఘవేందర్. ఎంపిఓ మాధవి,ఎ.పి.ఓ మాధవరెడ్డి. ఆర్. డబ్ల్యూ.ఎస్ ఏ.ఈ లు శరత్.వాగ్దేవి, ఎ.పి.ఎం. వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి.ఆర్.ఐ చెన్నకేశవులులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ నాటిన ప్రతిమొక్కనూ సంరక్షించే బాధ్యతను ప్రతిఒక్కరూ తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, యట నర్సింహ, విజయ్, అధ్యక్షులు జగన్, మనయ్య, నాయకులు కేశవులు,మండ్లి.రాములు, విజయ్ రాథోడ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**విశ్వంభర, కోరుట్ల:** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీచేశారు. కోరుట్ల మండలంలోని వెంకటాపూర్, గుంలపూర్, మోహన్ రావుపేట్, చిన్న మెట్ పల్లి, మాదాపూర్, పైడిమడుగు, జోగిన్ పల్లి, సర్పరాజ్ పూర్, ధర్మారం, ఐలాపూర్, యూసఫ్ నగర్ గ్రామాల్లో రూ.10, 64,500 విలువగల 36 సీఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ .కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి. వనతడుపుల అంజయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్



**విశ్వభంర, వికారాబాద్ :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 30వ వార్డు ఇందిరానగర్ లో యుజిడి సమస్యతో తాగునీరు కలుషితం అవుతోందని స్థానిక కౌన్సిలర్ బొండాల సువర్ణ, ఛైర్‌పర్సన్ మంజుల రమేష్ దృష్టికి తీసుకురావడంతో సోమవారం ఆమె పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలో యుజిడి లీకేజీలు, తాగునీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఛైర్ పర్సన్ మున్సిపల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగులపల్లి రమేష్ కుమార్, మెప్మా వెంకటేష్, నాయకులు బోండాల శ్రీనివాస్, రంగరాజ్, వసంత్, మున్సిపల్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.


# సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

## సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి



**విశ్వంభర, నారాయణపూర్:** ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపురం, చౌటుప్పల్ మండల సీపీఐ సమావేశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులను గాలికి వదిలేసిందన్నారు. మునుగోడు నియోజకవర్గం ఎస్ఎల్‌బీసీ డిండి లిఫ్టు ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తిచేసి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరారు. క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి రైతుకు మాఫీ వర్తింప చేయాలన్నారు, అలాగే రైతు భరోసా పెట్టుబడి సహాయాన్ని 15 ఎకరాల వరకు ఇవ్వాలని, వృద్ధాప్య, వికలాంగుల, వితంతు పెన్షన్లు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు,నెల్లికంటి సత్యం, బచ్చన గోని గాలయ్య, కురుమిద్దె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన స్వచ్ఛదనం.. పచ్చదనం



**విశ్వంభర ,ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం 2వ రోజు కార్యక్రమం లో జిల్లా మత్స్య శాఖ అధికారి మండల ప్రత్యేక అధికారి ఎం రాజారామ్ పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తుచు కోవాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూ చించారు. నీటి నాణ్యతను పరీక్షించి ప్రజలకు చూపారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో ఎంపీఓ జులూరు పద్మావతి, పంచాయతీ కార్య దర్శి నాగపూరి శిరీష, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, కోల మల్లయ్య గౌడ్, బట్టు బిక్షపతి, గ్రామస్తులు బొంత మహేష్, రజిత, వేముల ఉపేందర్, అరుణ, దేవరాజు నర్సయ్య, శ్యామల సోమమ్మ, తదితరులు పాలొన్నారు.



# పాముకాటుతో చనిపోయిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోండి

## కోరుట్ల ఎమ్మెల్యేకు వినతి

**విశ్వంభర, మెట్ పల్లి:** పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పదిరోజుల క్రితం పాముకాటుతో మృతి చెందిన విద్యార్థి గుణాదిత్య కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని జగిత్యాల జిల్లా, వివిధ మండలాలకు చెందిన కుమ్మరి సంఘం నాయకులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌ను కోరారు. అలాగే విద్యార్థి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ మేరకు మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ మంచి భవిష్యత్తు కలిగిన విద్యార్థి పాము కాటు వల్ల మృతి చెందడం విచారకరమని అన్నారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.



# హెచ్ఎంటి ఉద్యోగుల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్‌కు వినతి

**విశ్వంభర, షాపూర్ నగర్:** హెచ్.ఎం.టి. ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ఇళ్ల స్థలాల మంజూరు గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ఆయనను కోరారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో హెచ్.ఎం. టి ఉద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఈ విషయాన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.టి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు లక్ష్మణ్, అంజయ్య, కుమార్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి, ప్రకాష్, రాజశేఖర్, వెంకట నారాయణ, మధు, సుబ్రహ్మణ్యం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రోటోకాల్ పాటించాలి

**విశ్వంభర, తలకొండపల్లి:** ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించాలని కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ తలకొండపల్లి ఎమ్మార్వోకు అనిల్ వినతి పత్రం అందజేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటో కాల్ పాటించడం లేదని. పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమాలలో భవిష్య త్తుకు కాలానికి ఉపయోగ పడే మొక్కలను మాత్రమే నాటించాలని కోరారు. క్రోనో కార్పస్ మొక్కలను తొలగించి పర్యావరణాన్ని కాపాడాలని వినతి పత్రంలో ఎమ్మార్వోనీ కోరామని తెలిపారు. కార్య క్రమంలో గణేష్, కుమార్, వెంకటేష్, భరత్ పాల్గొన్నారు



## అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తాం

- ఏక్‌నాథ్ షిండే సర్కార్‌కు భంగపాటు తప్పదు
- కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చెన్నితల రమేష్

**ముంబయి:** రానున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీఏ విజయం సాధిస్తుందని మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రమేష్ చెన్నితల ధీమా వ్యక్తం చేశారు. ఏక్‌నాథ్ షిండే సర్కార్‌పై ఆగ్రహంతో ఉన్న రాష్ట్ర ప్రజలు తమను ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆగస్ట్ 7న ముంబైలో ఎంవీఏ తొలి భేటీతో అధికారిక చర్చలు ప్రారంభమవుతాయని తెలిపారు. తాము రేపు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేతో భేటీ కానున్నామని వెల్లడించారు. మహారాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. మహారాష్ట్రలో ఎంవీఏ సీట్ల సర్దుబాటు, ముఖ్యమంత్రి అభ్యర్థి గురించి త్వరలో ప్రకటిస్తామని రమేష్ చెన్నితల తెలిపారు. కాగా, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ముంబైలోని మెుత్తం 36 సీట్లలో పోటీ చేస్తుందని ఆ పార్టీ మంగళవారం ప్రకటించింది. ముంబైలోని అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటికే సమాయాత్తమయ్యాయని ఆప్ ముంబై చీఫ్ ప్రీతి శర్మ మీనన్ తెలిపారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో జాతీయ పార్టీగా ఎదిగిన ఆప్ ఇప్పటికే ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో ప్రభుత్వాలను విజయవంతంగా నడుపుతున్నదని చెప్పారు. తమకు గోవా, గుజరాత్ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలున్నారని, పార్లమెంట్‌కు గణనీయ సంఖ్యలో ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అన్నారు. పదేండ్లలోనే ఢిల్లీ తరహా అభివృద్ధి మోడల్‌ను ఆప్ దేశానికి పరిచయం చేసిందని చెప్పారు. నాణ్యమైన విద్య, వైద్యం, మంచినీరు, విద్యుత్ సరఫరా వంటివి ఉచితంగా అందించడమే కాకుండా అవినీతి లేకుండా చూసిందని తెలిపారు. ఢిల్లీ, పంజాబ్ మోడల్‌తో ఆప్ స్వచ్ఛమైన రాజకీయాలు, నూతన రాజకీయ సంస్కృతిని దేశవ్యాప్తంగా విస్తరించే ప్రక్రియతో ముందుకెళుతుందని ప్రీతి శర్మ పేర్కొన్నారు.

## వారిది పాదయాత్ర కాదు
# పశ్చాత్తాప యాత్ర

**బీజేపీ యాత్రపై కర్నాటక మంత్రి సెటైర్లు**



**మైసూర్:** కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వం లోని కాంగ్రెస్ సర్కార్ అవినీతికి పాల్పడుతు న్నదని ఆరోపిస్తూ బీజేపీ-జేడీఎస్ చేపట్టిన ఛలో మైసూర్ పాదయాత్రపై కర్నాటక మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆసక్తికర వ్యాఖ్య లు చేశారు. వారు పాదయాత్ర చేయడం లేదని పశ్చాత్తాప యాత్ర చేస్తున్నారని వ్యాఖ్యానిం చారు. పాటిల్ మంగళవారం మీడియా ప్రతిని ధులతో మాట్లాడుతూ కర్నాటకలో అవినీతిని ప్రారంభించిందే కాషాయ నేతలని దుయ్యబ ట్టారు. ఈ విషయంలో తాము ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. బీజేపీ నేతలు తాము చేసిన తప్పి దాలను కప్పిపుచ్చుకునేందుకే పాదయాత్ర పేరి ట హంగామా చేస్తున్నారని మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆరోపించారు. అవినీతి లో నిండా మునిగిన కాషాయ నేతలు తాము అధికారం కోల్పోగానే ఇప్పుడు అవినీతి జరుగు తోందని గగ్గోలు పెడుతున్నారని మంత్రి బీజేపీ నేతలను ఎద్దేవా చేశారు. ఇక ముడా, వాల్మీకీ కుంభకోణాల్లో కర్నాటక సీఎం హస్తముందని, ఈ అవినీతి కుంభకోణాల్లో కూరుకుపోయిన సీఎం సిద్ధరామయ్య తక్షణమే పదవికి రాజీనా మా చేయాలని పాదయాత్రలో పాల్గొన్న బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అవినీతికి వ్యతిరేకంగా బీజేపీ నేతలు చేపట్టిన బెంగళూరు-మైసూర్ పాదయాత్ర వారం రోజుల పాటు కొనసాగనుంది. నాలుగో రోజు పాదయాత్రలో కేంద్ర మంత్రి, జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి, ఆయన కుమారుడు, పార్టీ యువనేత నిఖిల్ కుమారస్వామి, కర్నాటక బీజేపీ చీఫ్ బీవై విజయేంద్ర, ఆర్ అశోక తదితరులు పాల్గొన్నారు.

## విదేశాంగ విధానంలో
# మోదీ సర్కార్ విఫలం

**ప్రియాంక్ ఖర్గే**




బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభంపై కర్నాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశీ వ్యవహారాల విధానంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ ప్రాంతానికి భారత్ పెద్దన్నలా వ్యవహరించిందని, ఏ దేశంలో ఎలాంటి సంక్షోభం తలెత్తినా సాయం కోసం భారత్ వైపు చూసేవారని దురదృష్టవశాత్తూ ఇప్పుడు చైనా ప్రాబల్యం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మోదీ ప్రభుత్వ విధానాల వైఫల్యం ఫలితమేనని ఖర్గే పేర్కొన్నారు. కాగా, పొరుగు దేశం బంగ్లాదేశ్ లో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌కు కేంద్ర మంత్రులు సహా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. బంగ్లాదేశ్‌లో సంక్షోభంపై ఈ సమావేశంలో నేతలు చర్చించారు. ఆ దేశంలోని తాజా పరిస్థితుల్ని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ వివరిస్తున్నారు. ఈ సందర్భంగా జైశంకర్‌కు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మూడు కీలక ప్రశ్నల్ని సంధించారు. ఢాకాలో ప్రభుత్వ మార్పిడితో దౌత్యపరమైన పరిణామాలను ఎదుర్కోవడంలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహం ఏమైనా ఉందా..? అని కేంద్ర ప్రభుత్వాన్ని రాహుల్ ప్రశ్నించారు. దీనికి కేంద్ర మంత్రి బదులిస్తూ.. ప్రభుత్వ ఏర్పాటుకు జరుగుతున్న పరిస్థితుల్ని కేంద్రం నిశితంగా విశ్లేషిస్తున్నట్లు చెప్పారు. తద్వారా తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఇక షేక్ హసీనాను గద్దె దింపేందుకు గత కొన్ని వారాలుగా ఢాకాలో జరిగిన నాటకీయ పరిణామాల వెనుక విదేశీ శక్తుల కుట్ర.. ప్రత్యేకించి పాకిస్థాన్ ప్రమేయం ఏమైనా ఉందా..? అని రాహుల్ ప్రశ్నించారు. దీనిపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని మంత్రి బదులిచ్చారు. ఈ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే, పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనలకు మద్దతుగా తన ప్రొఫైల్ పిక్‌ను నిరంతరం మారుస్తున్నారని తెలిపారు.



### బంగ్లాదేశ్ పరిస్థితి ప్రతి నియంతకు
## ఒక గుణపాఠం
**- ఫరూక్ అబ్దుల్లా**

**శ్రీనగర్:** బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితిపై నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితి కేవలం బంగ్లాదేశ్‌కు మాత్రమే కాదని, ప్రతి నియంతకు ఒక గుణపాఠమని ఆయన వ్యాఖ్యానించారు. నియంతృత్వం ఎప్పటికైనా అసంతృప్త జ్వాలలు సెగలుగక్కడానికి కారణమవుతుందని అన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో తీవ్రమైన అనిశ్చితి నెలకొన్నదని, వారి ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నదని, ఆ దేశంలో అంతర్గత పరిస్థితి కూడా అంత బాగా లేదని ఫరూక్ అబ్దుల్లా చెప్పారు. అందుకే అక్కడ రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా విద్యార్థులు లేవనెత్తిన ఆందోళనలను అణచివేయడం అక్కడి సైన్యానికి గానీ, ఇంకెవరికీ గానీ సాధ్యం కాలేదని తెలిపారు.

## అణిచివేస్తే ఏం జరుగుతుందో
# బంగ్లాదేశ్‌లో చూస్తున్నారు

**తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు : భగవంత్ మాన్**



**ఢిల్లీ:** మోదీ సర్కార్ అరవింద్ కేజ్రీవాల్‌పై తప్పుడు కేసు బనాయించి జైలుకు పంపిందని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అన్నారు. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు కానీ ఆయన ఆలోచనలను మీరు ఎలా నిర్బంధిస్తారని ప్రశ్నించారు. హొషియార్పూర్‌లో భగవంత్ మాన్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కేజ్రీవాల్ సిద్ధాంతాన్ని విశ్వసించే కోట్లాది ప్రజలను మీరు ఏం చేస్తారని నిలదీశారు. ప్రజలను నిరంకుశంగా అణిచివేస్తే వారు కొన్నేండ్ల పాటు మౌనం దాల్చవచ్చని కానీ 20 ఏండ్ల అనంతరం వారు మేల్కొంటే ఏం జరుగుతుందో ఇవాళ బంగ్లాదేశ్‌లో చూస్తున్నామని చెప్పారు. ప్రజల ఆగ్రహం కట్టలుతెంచుకోవడంతో బంగ్లాదేశ్ ప్రధాని తన పదవికి రాజీనామా చేసి అరగంటలోనే పారిపోయారని చెప్పారు. ప్రధాని నివాసం నుంచి ప్రజలు వస్తువులను తీసుకువెళ్లారని చెప్పారు. దీర్ఘకాలం ప్రజలను వేధిస్తే ఇదే జరుగుతుందని హెచ్చరించారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలని, కానీ మీరు మీ సొంత కుటుంబాలకు మేలు చేయడంలో తలమునకలయ్యారని, ఇందుకు బంగ్లాదేశ్ ఉదంతమే గొప్ప పాఠమని భగవంత్ మాన్ అన్నారు.

## పానీపూరి వ్యాపారికి
# రాష్ట్రపతి నుంచి ఆహ్వానం



**విశ్వంభర, తెనాలి :** అది తెనాలిలోని బాలాజీరావు పేట.. అక్కడ రైల్వే స్టేషన్ వీధిలో మెఘావత్ చిరంజీవి పానీ పూరి అమ్ముతుంటాడు.. ఆర్థికంగా ఇబ్బందులు పడినా ప్రేవేటు వడ్డీ వ్యాపారుల వద్ద వడ్డీకి డబ్బులు తీసుకునేవాడు కాదు. అయితే మెప్మా నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనే చిరంజీవి ఆ సంస్థ ఇప్పించే బ్యాంక్ రుణాలనే తీసుకునేవాడు. అలా 2021లో 10 వేలు, 2022లో 20 వేలు, 2023లో50 వేల రూపాయల చొప్పున రుణం తీసుకున్నాడు. తీసుకోవడమే కాదు వాటిని సకాలంలో చెల్లించాడు. దీంతో చిరంజీవి తెనాలి మెప్మాలో మంచి పేరొచ్చింది. పెద్ద పెద్ద వ్యాపారులే బ్యాంక్ రుణాలు తీసుకొని ఎగ్గొడుతున్న రోజుల్లో తన వ్యాపారాభివృద్ధికి దోహదం చేస్తున్న బ్యాంకులకు సకాలంలో రుణం చెల్లించి చిరంజీవిని బ్యాంకు అధికారులు సైతం మెచ్చుకునే వారు. అంతేకాదు చిరంజీవి తన బండి వద్ద డిజిటల్ పేమెంట్స్ తీసుకునేవాడు. చిన్న బండి వద్ద డిజిటల్ పేమెంట్స్ తీసుకునే విధంగా బ్యాంక్ అధికారులు అతన్ని ప్రోత్సహించారు. ఇవన్నీ ఇలా ఉండగా రెండు రోజుల క్రితం తెనాలి పోస్ట్ ఆఫీస్ కు చెందిన అధికారులు చిరంజీవిని వెతుక్కుంటూ వచ్చారు. ఇంటికి వచ్చిన వారిని చూసి మొదట చిరంజీవి కంగారు పడ్డాడు. అయితే వచ్చిన అధికారులు పోస్ట్ ఆఫీస్ నుండి వచ్చిన వారని తెలుసుకొని ఎందుకొచ్చారంటూ ప్రశ్నించారు. అంతే.. వారు చెప్పిన సమాధానం విని ఆశ్చర్యపోయాడు. స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని రాష్ట్రపతి ముర్ము పంపిన ఆహ్వానాన్ని అధికారులు చిరంజీవి చేతికి అందించారు. దీంతో తనకే ఎందుకు ఆహ్వానం అందిందంటూ ప్రశ్నించాడు. మెప్మాలో రుణాలు తీసుకొని వాటిని సకాలంలో చెల్లించడమే కాకుండా డిజిటల్ పేమెంట్స్ ను ప్రోత్సహిస్తున్న చిరంజీవిని గుర్తించి రాష్ట్రపతి ఆహ్వానం పంపినట్లు అధికారులు వెల్లడిం చారు.

## బీజేపీ, జేడీయూ నేతల
# నిర్వాకం బయటపెట్టాం

**జేడీయూ నేతలే లక్ష్యంగా డీకే శివకుమార్ విమర్శలు**





**మైసూర్ :** కాంగ్రెస్ జన్ ఆందోళన యాత్రలో బీజేపీ, జేడీయూ నేతలే లక్ష్యంగా కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విమర్శలు గుప్పించారు. హెచ్‌డీ కుమారస్వామి, బీఎస్ యడియూరప్ప సహా విపక్ష నేతలు గతంలో చేసిన ప్రకటనల వీడియోను ప్రదర్శించారు. తాము రాజకీయ కోణంలోనే ఇలా చేస్తున్నామని కాషాయ నేతలు అనుకోవచ్చని కానీ అది వాస్తవం కాదన్నారు. వారు ఏం మాట్లాడారనేదే తాము చూపామని చెప్పారు. ప్రధాని మోదీ కేవలం అయిదు నిమిషాల్లోనే మేకేదాటు ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చేలా చూస్తానని కుమారస్వామి చెప్పిన విషయాన్ని డీకే శివకుమార్ గుర్తుచేశారు. కుమారస్వామి గురించి యడియూరప్ప ఏం మాట్లాడారు, బీజేపీ, ప్రధానమంత్రిని ఉద్దేశించి కుమారస్వామి ఏం మాట్లాడారనేది తాను చూపాలని అనుకున్నానని చెప్పారు. కాగా, కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అవినీతికి పాల్పడుతున్నదని ఆరోపిస్తూ బీజేపీ-జేడీఎస్ చేపట్టిన ఛలో మైసూర్ పాదయాత్రపై కర్నాటక మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారు పాదయాత్ర చేయడం లేదని పశ్చాత్తాప యాత్ర చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పాటిల్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కర్నాటకలో అవినీతిని ప్రారంభించిందే కాషాయ నేతలని దుయ్యబట్టారు. ఈ విషయంలో తాము ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. బీజేపీ నేతలు తాము చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే పాదయాత్ర పేరిట హంగామా చేస్తున్నారని మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆరోపించారు. అవినీతిలో నిండా మునిగిన కాషాయ నేతలు తాము అధికారం కోల్పోగానే ఇప్పుడు అవినీతి జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని మంత్రి బీజేపీ నేతలను ఎద్దేవా చేశారు.



## కాలి నడకన తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అల్లు ఫ్యామిలి

**విశ్వంభర, తిరుమల :** టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సతీమణి స్నేహా రెడ్డి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బన్నీ భార్యగానే కాకుండా తనకంటూ సొంతంగా క్రేజ్ సొంతం చేసుకుంది స్నేహ. ముఖ్యంగా సోషల్ మీడియాలో స్టార్ హీరోయిన్లకు మించి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇన్ స్టా గ్రామ్‌లో ఆమె షేర్ చేసే గ్లామరస్ ఫొటోలు, వీడియోలకు నెటిజన్ల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంటుంది. తన ఇద్దరు పిల్లలు అల్లు అర్హ, అల్లు అయాన్ ల పెంపకంలో బిజీగా ఉంటోన్న స్నేహా రెడ్డి మంగళవారం (ఆగస్టు 06) తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. అయాన్, అర్హాలతో కలిసి తిరుమల శ్రీవారి ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయాధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి స్వామి వారికి మొక్కులు చెల్లించారు స్నేహా రెడ్డి. దర్శనానంతరం ఆలయ అర్చకులు స్నేహారెడ్డికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. అంతకు ముందు అల్లు స్నేహ తన కుటుంబ సభ్యులతో కలిసి కాలి నడకన తిరుమలకు చేరుకుంది. మెట్ల మార్గంలో తీసుకున్న కొన్ని ఫొటోలను తన ఇన్ స్టా గ్రామ్ స్టోరీస్ లో షేర్ చేసుకుంది బన్నీ సతీమణి. ఇక స్వామివారి దర్శనం అనంతరం ఆలయం నుంచి బయటకు వచ్చాక అల్లు స్నేహ మీడియా ముందుకు వచ్చినా ఏమి మాట్లాడుకుండానే వెళ్లిపోయారు.

## ఏపీలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటుకు
# సీఎం చంద్రబాబు చర్చలు



**విశ్వంభర, అమరావతి:** ప్రపంచస్థాయి టెక్ దిగ్గజ సంస్థలను, పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడమే లక్ష్యంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆయన యూట్యూబ్ సీఈవో నీల్ మోహన్, గూగుల్ ఏపీఏసీ హెడ్ సంజయ్ గుప్తాలతో వర్చువల్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటుపై వారితో చర్చించినట్లు చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. వారిద్దరితోనూ ఆన్లైన్ వేదికగా భేటీ కావడం ఆనందంగా ఉందని సీఎం పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నైపుణ్యాభివృద్ధి, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్లను ప్రోత్సహించేందుకు స్థానిక భాగస్వాముల సహకారంతో ఈ అకాడమీ ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. అలాగే, ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయ-బోయే మీడియా సిటీకి సాంకేతిక సహకారం అందించే అవకాశాలపైనా వారితో చర్చించినట్లు పేర్కొన్నారు.

## కొత్త టెక్నాలజీతో
# తిరుపతి ప్రసాదం పంపిణీ



**విశ్వంభర, తిరుమల :** తిరుమలలో ఎప్పటికప్పుడు కొత్త విధానాలను ప్రవేశపెడుతూ భక్తుల ప్రశంసలను అందుకుంటున్న తిరుమల తిరుపతి దేవస్థానం తాజాగా సరికొత్త టెక్నాలజీ వినియోగించి శ్రీవారి లడ్డూ ప్రసాదాలను పంపిణీ చేయనుంది. డిఫెన్స్ పరిశోధన బృందం ఆమోదించిన ఎకో ఫ్రెండ్లీ బ్యాగుల్లో లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేయనుంది. డీఆర్డీఓలో పనిచేసే సైంటిస్ట్ డాక్టర్ కె.వీరబ్రహ్మం బృందం పెట్రోలియం ఉత్పత్తులు మరియు కొన్ని మొక్కల నుంచి వెలువడే నూనెతో బైయోడిగ్రేడబుల్ పాలిమర్ బ్యాగ్స్‌ను తయారు చేశారు. ఇకనుంచి ఈ బ్యాగ్స్‌లో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించిన ఈ బయోడిగ్రేడబుల్ బ్యాగ్స్‌ను దాదాపుగా 40 పరిశ్రమలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సంచులు బాగుండటంతో దీన్ని ప్రసాదం పంపిణీ కోసం వినియోగించుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. ఈ బయోడీగ్రేడబుల్ సంచులు మూడు నెలల తర్వాత వాటికంతకు అవే డిగ్రేడ్ అవుతాయి. కొన్ని నెలల క్రితం డీఆర్డీఓ ఛైర్మెన్ సతీష్ రెడ్డి అప్పటి టీటీడీ ఈఓ డాక్టర్ జవహర్ రెడ్డి, అదనపు ఈఓ ఏవీ ధర్మారెడ్డితో కలిసి తిరుమలలో కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ త్వరలో ఇతర పర్యాటక ప్రాంతాల్లో అమలు చేస్తామని, తీర ప్రాంతాల్లో కూడా వినియోగిస్తామని చెప్పారు డీఆర్డీఓ శాస్త్రవేత్తలు. అంతేకాదు ఈ బయోడిగ్రేడబుల్ బ్యాగ్స్ వినియోగాన్ని ప్రమోట్ చేసి అవగాహన కల్పిస్తామని శాస్త్రవేత్త వీరబ్రహ్మం చెప్పారు. పర్యావరణా నికి ఈ బయోడిగ్రేడబుల్ బ్యాగ్స్ ఎలాంటి హాని తలపెట్టవని వీరి పరిశోధనలో తేలింది. మూడు నెలల్లోనే ఈ బ్యాగులు వాటంతకవే కుళ్లిపోతాయని, ఎలాంటి హానికరమైన అవశే షాలు ఉండవని నిర్ధారించారు. బయోడిగ్రేడ బుల్ బ్యాగులను మెడికల్ వేస్ట్ బ్యాగ్‌లుగా, అప్రాన్‌లుగా, చెత్తను వేసే బ్యాగులుగా, నర్సరీ బ్యాగులుగా, ష్రింక్ ఫిల్మ్‌లు, ప్యాకింగ్ ఫిల్మ్‌ల కోసం వినియోగించొచ్చని వీరబ్రహ్మం తెలిపారు. ప్రస్తుతం ఈ టెక్నాలజీ పేటెంట్ హక్కుల పొందేందుకు పలు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి.

## సూర్యలంక బీచ్ అభివృద్ధికి
# ప్రభుత్వం ప్రణాళిక

**విశ్వంభర, బాపట్ల :** ఉవ్వెత్తున ఎగసిపడే కెరటాలు, అందమైన ప్రకృతి సోయగాలు, సుందరమైన అటవీ ప్రాంత ఇవన్నీ బాపట్ల జిల్లా సూర్యలంక సముద్ర తీరప్రాతం సొంతం. సూర్యలంక సముద్రతీరం నిత్యం పర్యాటకులతో సందడిగా ఉండే బీచ్‌లలో ఇదొకటి. కాలుష్య కారక పరిశ్రమలు లేకపోవడంతో స్వచ్ఛమైన సముద్ర జలాలు ఇక్కడికొచ్చేవారికి ఉల్లాసాన్ని కలిగిస్తాయి. చుట్టూ రెండు కిలోమీటర్ల దూరం మడ అడవులు విస్తరించి ఉండటంతో ఆహ్లాదకరమైన గాలి మనసుకు ఉత్తేజాన్ని కలిగిస్తుంది. బాపట్ల జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ సూర్యలంక బీచ్‌కు రవాణా మార్గం కూడా చాలా అనువుగా ఉంటుంది. బాపట్లలోని భావన్నారాయణ దేవాలయం ఈ తీరానికి ఆధ్యాత్మిక ఆకర్షణ. అందుకే రాష్టంలోని వివిధ ప్రాంతాల వారే కాకుండా తెలంగాణ నుంచి కూడా పర్యాటకులు పెద్దఎత్తున వస్తారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే వంద రోజుల్లో వంద కోట్లు అంటూ పర్యాటక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించింది. ప్రభుత్వం పర్యాటక శాఖకు చెందిన కాటేజీలను రీమోడల్ చేయడమే కాకుండా మరిన్ని కొత్తవాటిని నిర్మిస్తుంది. బీచ్‌కు వచ్చే పర్యాటకలు హరిత రిసార్టు నుంచే సముద్రపు అందాలు చూసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. పర్యాటకులు సముద్ర జలాల్లో సేదతీరిన తర్వాత ఇసుక తిన్నెల్లో సరదాగా గడిపేందుకు ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేశారు.

### భద్రతపై ప్రత్యేక దృష్టి

అంతేకాకుండా మినీ జీప్ రైడ్స్, గుర్రాలు, ఒంటెలను స్వారీ కోసం అందుబాటులో ఉంచారు. మరోవైపు పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మెరైన్ పోలీసులతో పాటు స్థానిక పోలీసులు, గజ ఈతగాళ్లు పహారా కాస్తున్నారు. గతంతో పోలిస్తే సౌకర్యాలు మె-రుగుపడటంతో పర్యాటకుల తాకిడి కూడా బాగా పెరిగింది. సూర్యలంక బీచ్ చాలా అనుభూతిని పంచిందని మళ్లీ మళ్లీ రావాలని అనిపించేలా ఉందని పర్యాటకులు చెబుతున్నారు.



# శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద

**విశ్వంభర, సున్నిపెంట :** కృష్ణా నది పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తోంది. ఎగువన ఉన్న జూరాల, సుంకేసుల డ్యామ్ ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 3.93 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. దాంతో ఈ ఉదయం శ్రీశైలం డ్యామ్ వద్ద 10 గేట్లను 12 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. స్పిల్ వే ద్వారా 3.10 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుత నీటిమట్టం 883 అడుగులుగా నమోదైంది. శ్రీశైలం జలాశయంలో గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా... ప్రస్తుతం 204.35 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా, ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్న నేపథ్యంలో జలవిద్యుత్ ఉత్పాదన ముమ్మరం చేశారు. కుడి, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి చేసి, దిగువన ఉన్న నాగార్జునసాగర్ కు 64,338 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## జగన్‌కు 980మందితో
# భద్రత అవసరమా?

**హెూంమంత్రి అనిత**



**అమరావతి:** మాజీ సీఎం జగన్కు సరిపడా భద్రత కల్పిస్తున్నామని ఏపీ హెూంమంత్రి అనిత అన్నారు. ఒక మాజీ సీఎంకు 980మందితో భద్రత అవసరమా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హెూదా, భద్రతపై రాజకీయ లబ్ధికోసమే జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారన్నారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు వచ్చిన వినతుల్లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూదోపిడీ, దాడులు, అక్రమాలపైనే పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు. జగన్ బాధితులు.. పులివెందుల నుంచి ప్రజా దర్బారుకు వస్తున్నారని ఈ సందర్భంగా అనిత వెల్లడించారు. తనకు భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించడంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు అనిత స్పందించారు. "980 మంది అంటే ఒక చిన్న గ్రామంలో ఓటర్ల సంఖ్యంత. ఒక గ్రామ పంచాయతీ అంత సెక్యూరిటీ ఆయన అడుగుతున్నారు. మాజీ సీఎంగా ఆయనకు ఇవ్వాల్సిన భద్రతను ప్రభుత్వం కొనసాగిస్తోంది. సీఎంగా ఉన్నప్పుడు ఉన్నంత భద్రత ఇవ్వాలని అడుగుతున్నారు. అంత భద్రత ఎలా ఇస్తాం? భద్రత గురించి కోర్టులో పిటిషన్ వేసుకోండి.. కానీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం తప్పు. కోడికత్తి దాడి జరిగిందని ఐదేళ్ల తర్వాత జగన్కు గుర్తొచ్చిందా? సీఎంగా ఉన్నప్పుడు ఆ కేసును ఎందుకు పరిష్కరించుకోలేకపోయారు? ఎన్నిసార్లు కోర్టు విచారణకు పిలిచినా.. ఏదో వంకతో హాజరు కాలేదు.. దీన్నిబట్టే ఆయనదంతా డ్రామా అని అర్థమవుతోంది. ప్రతిపక హెూదా కావాలంటే పది శాతం అసెంబ్లీలో సీట్లు ఉండాలనే విషయం జగన్ కి తెలియదా? అని నిలదీశారు.

## జగన్ గన్‌మెన్లను అడుగుతున్నది
# భద్రత కోసమా, స్టేటస్ కోసమా..?

**ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసి రెడ్డి**



**విశ్వంభర, కడప :** మాజీ సీఎం జగన్ గన్‌మెన్లను అడుగుతున్నది భద్రత కోసమా, స్టేటస్ కోసమా అని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ తులసి రెడ్డి ప్రశ్నించారు. కడప జిల్లా వేంపల్లిలో మంగళవారం తులసి రెడ్డి విలేకరులతో మాట్లాడారు. వైఎస్ జగన్ రెడ్డికి 59 మంది గన్ మెన్లు సరిపోరా అని ప్రశ్నించారు. ప్రస్తుతం జగన్‌కు 59 మంది గన్‌మెన్లను ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. అయినా కూడా తనకు 139 మంది గన్‌మెన్లను ఇవ్వమని జగన్ హైకోర్టులో పిటిషన్ వేయడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఇది జగన్ పిరికితనానికి దర్పణం లాంటిదన్నారు. అసలు జగన్‌కు 59 మందిని సెక్యూరిటీగా ఇవ్వడమే తప్పు అని తులసి రెడ్డి అన్నారు. అందరి ఎమ్మెల్యేలు మాదిరిగానే జగన్ కూడా ఒక ఎమ్మెల్యే మాత్రమే అని పేర్కొన్నారు. ఒక ఎమ్మెల్యేకు 1o1గానీ, 2o2గానీ గన్‌మెన్లను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. కాబట్టి అదే విధంగా జగన్‌కు సైతం కల్పించాలని కోరారు. ప్రస్తుతం జగన్ ఎమ్మెల్యే మాత్రమే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జగన్ 139 మంది గన్‌మెన్లను అడుగుతున్నది భద్రత కోసం కాదని, స్టేటస్, హంగూ ఆర్భాటం కోసం అని తులసి రెడ్డి అన్నారు. స్టేటస్ కోసం గన్‌మెన్లను ఇవ్వడం సరి కాదని తులసి రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుని హెూదా కోసం జగన్ హైకోర్టులో పిటిషన్ వేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతిపక్ష హెూదా ఇస్తారన్నారు. ప్రతిపక్ష నాయకుని హెూదా ఇవ్వాలంటే అసెంబ్లీలో ఎమ్మెల్యేల మొత్తం సంఖ్యలో 10 శాతం ఎమ్మెల్యేలు ఆ పార్టీకి ఉండాలని నిబంధనలు చెబుతున్నాయని తులసి రెడ్డి తెలిపారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేల సంఖ్య 11 మాత్రమే ఉందని, అందుకే ప్రతిపక్ష హెూదా రాలేదని అన్నారు. వెంకయ్య నాయుడు, జైపాల్ రెడ్డి లాంటి వారు కేవలం ఎమ్మెల్యే హెూదాలోనే రాణించలేదా అని ప్రశ్నించారు. చాక్లెట్ ఇస్తే బడికి పోతా, లేకుంటే పోను అని చిన్న పిల్లలు మారాము చేసినట్లుగా జగన్ వైఖరి ఉందని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు.



## మాజీ సీఎం జగన్ భద్రతపై క్లారిటీ ఇచ్చిన ఏపీ పోలీసుశాఖ

**విశ్వంభర, అమరావతి :** తనకు వ్యక్తిగత భద్రత తగ్గించారని, సీఎంగా ఉన్నప్పటి సెక్యూరిటీని ఇవ్వాలంటూ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ స్పందించింది. ప్రస్తుతం ఆయనకు జడ్ ప్లస్ సెక్యూరిటీ కొనసాగుతోందని, భద్రత తగ్గించారనే వాదనలో నిజం లేదని రాష్ట్ర పోలీసుశాఖ, ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మాజీ సీఎం హెూదాలో జగన్‌కు నిబంధనల మేరకే భద్రతా సిబ్బందిని కేటాయించామని పోలీసుశాఖ స్పష్టం చేసింది. చంద్రబాబు మాజీ సీఎంగా ఉన్నప్పుడు ఆయనకు అందించిన భద్రతనే ప్రస్తుతం జగన్‌కు కూడా కొనసాగిస్తున్నట్టు ఏపీ పోలీసుశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఆ హెూదాను బట్టి అదనంగా కల్పించిన భద్రతను మాత్రమే తగ్గించామని, ప్రస్తుతం మాజీ సీఎం కావడంతో ముఖ్యమంత్రి స్థాయి భద్రత కల్పించడం సాధ్యంకాదని ఏపీ పోలీసు వర్గాలు అంటున్నాయి. కాగా జూన్ 3 నాటికి తనకున్న భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ ఏపీ హైకోర్టులో మాజీ సీఎం జగన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. జగన్ భద్రతకు సంబంధించిన వివరాలను ఏపీ పోలీసు వర్గాలు పంచుకున్నాయి. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని భద్రత ఇన్‌ఛార్జిగా పెట్టామని చెప్పారు. ప్రస్తుతం జగన్‌కు 58 మంది సిబ్బందితో భద్రత కల్పిస్తున్నామని, ఆయన ఇంటి వద్ద 10 మంది సాయుధ గార్డులు ఉంటున్నారని, షిఫ్టుకు ఇద్దరు చొప్పున మొత్తం ఆరుగురు పీఎస్‌వోలు 24 గంటల పాటు భద్రత కల్పిస్తారని చెప్పారు. నిరంతరం అందుబాటులో ఉండేలా ఆరుగురు డ్రైవర్లను జగన్‌కు కేటాయించామని వివరించారు.

# ఒలింపిక్స్ పతక విజేతలను సత్కరించిన నీతా అంబానీ



**విశ్వంభర, స్పోర్ట్స్ :** ప్రస్తుతం జరుగుతున్న పారిస్ ఒలింపిక్స్‌లో అత్యుత్తమ ప్రదర్శనతో ఒలింపిక్ కాంస్య పతక విజేతలుగా నిలిచిన మను భాకర్, స్వప్నిల్ కుసాలేలను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (%×ూజ%) సభ్యురాలు, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ ఘనంగా సత్కరించారు. ఈ మేరకు మంగళవారం ఇండియా హౌస్‌లో వారిని సత్కరించారు. షట్లర్ లక్ష్య సేన్, షూటర్లు విజయవీర్ సింగ్ సిద్ధూ, మహేశ్వరి చౌహాన్, ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, సిఫ్ట్ కౌర్ సమ్రా, ఈషా సింగ్, రైజా ధిల్లాన్, అనీష్ బన్వాలా, బాక్సర్ నిశాంత్ దేవ్, షాట్ పుట్ అథ్లెట్ తజిందర్‌పాల్ సింగ్ టూర్‌తో సహా పలువురు అథ్లెట్లు, అథ్లెట్ జెస్విన్ ఆల్డ్రిన్ కూడా ఉన్నారు. ఒలింపిక్స్‌లో అద్భుత ప్రదర్శన చేసినందుకు షూటింగ్ కాంటెంజెంట్‌ను నీతా అంబానీ ప్రశంసించారు. ఈ సందర్భంగా నీతా అంబానీ మాట్లాడుతూ.. ఒలింపిక్స్‌లో షూటింగ్ కంటెంజెంట్ టాప్ ఫామ్‌ను ప్రదర్శించిందని అన్నారు. గీతలో ఇచ్చిన జ్ఞానాన్ని మను అనుసరించిందని కూడా ఆమె ప్రశంసలతో ముంచెత్తారు. "ఈ ఒలింపిక్స్‌లో భారత షూటింగ్ టీమ్ అత్యుత్తమ ఫామ్‌లో ఉంది. 50 మీటర్ల రైఫిల్ ఈవెంట్ (స్వప్నిల్)లో పతకం సాధించిన మొదటి భారతీయుడు. మన ప్రాచీన గ్రంథం భగవద్గీతలో 'మీ వంతు కృషి చేయండి. మిగిలిన వాటిని భగవంతుడికి వదిలివేయండి' అని బోధిస్తుంది. మూడు ఏళ్ల తరువాత ఆమె చేసింది అదే.. ఆమె తన కెరీర్ మాత్రమే కాకుండా దేశం విధిని కూడా మార్చింది "అని నీతా అంబానీ అన్నారు. మలేషియాకు చెందిన జియ్ జియా లీపై కాంస్య పతకాన్ని సాధించి ఒలంపిక్స్‌లో నాల్గవ స్థానంలో నిలిచినందుకు నీతా అభినందించారు."అన్ని అసమానతలను ఎదుర్కొనే ఎప్పటికీ వదులుకోలేని మన సామర్థ్యం. అథ్లెట్లలో ప్రతి ఒక్కరూ ప్యారిస్‌లో ఆ స్ఫూర్తిని ప్రదర్శించారు. మీ అందరినీ, టీమిండియా ఛాంపియన్స్‌గా గర్విస్తున్నాం. మీ అత్యుత్తమ ప్రదర్శనతో అందరి హృదయాలను గెలుచుకున్నారు" అని అంబానీ పేర్కొన్నారు.



## దివ్యాంగ క్రికెటర్లకు అండగా ఉంటాం

### హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు

**విశ్వంభర, హైదరాబాద్:** దివ్యాంగ క్రికెటర్లకు అన్ని విధాలా హెచ్‌సీఏ అండగా ఉంటుందని, ఆ సంఘం అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు భరోసా ఇచ్చారు. మంగళవారం అత్తాపూర్‌లోని విజయానంద్ గ్రౌండ్స్‌లో జరిగిన దివ్యాంగుల క్రికెట్ టాలెంట్ హంట్ పోటీల ప్రారంభానికి జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధా రణ క్రికెటర్లకు ఏ మాత్రం తీసిపోకుండా దివ్యాంగ ప్లేయర్లు అద్భుతంగా ఆడుతున్నా రని ప్రశంసించారు. దివ్యాంగ క్రికెటర్లలో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తున్న డిఫరెంట్లీ ఏబెల్డ్ క్రికెట్ అసోసియేషన్ హైదరాబాద్ (డిఏసీఏహెచ్) సభ్యులను అభినందించారు. వచ్చే అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో మిగిలిన సభ్యులతో చర్చించి, దివ్యాంగ క్రికెటర్ల శిక్షణ, ఇతరత్రా సదుపాయాల కల్పనలో ఏ విధంగా సాయం చేయవచ్చో ఒక ప్రణాళిక రూపొందిస్తామని జగన్‌మోహన్ రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ కోశాధికారి సీజే శ్రీనివాస రావు, సీనియర్ క్లబ్ మెంబర్ శ్రీధర్, డిఏసీఏహెచ్ సభ్యుడు సురేందర్ పాల్గొన్నారు.



## నడవలేని స్థితిలో మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ

**విశ్వంభర, స్పోర్ట్స్ :** సచిన్ సహచరుడు, టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ దీనస్థితిలో ఉన్నాడు. అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కనీసం తనకు తానుగా నడవలేకపోతున్నాడు. అడుగులు తడబడి కిందపడే సమయంలో పొరుగున ఉన్న వ్యక్తులు ఆసరా అందించడంతో ఊపిరిపీల్చుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సచిన్ స్థాయికి చేరుకోగల సత్తా ఉన్నా కాంబ్లీకి కాలం కలిసి రాలేదు. వ్యక్తిగతంగానూ క్రమశిక్షణ లోపించినందువల్లే అతడి కెరీర్ అర్ధంతరంగా ముగిసిపోయిందని కాంబ్లీ సన్నిహిత వర్గాలు సైతం గతంలో వెల్లడించాయి. ఆరోగ్యపరంగా.. ఆర్థికంగా కూడా చిక్కుల్లో పడ్డ వినోద్ కాంబ్లీ ఇంకా కోలుకోలేదని తాజా వీడియో ద్వారా స్పష్టమవుతోంది. నరేంద్ర గుప్తా అనే యూజర్ ఇన్స్టాలో ఈ దృశ్యాలను షేర్ చేశాడు. మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆర్యోగం ఏమాత్రం బాలేదు. ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత సమస్యలతో తాను బాధపడుతు న్నట్లు వినోద్ కాంబ్లీ చాన్నాళ్లుగా చెబుతూనే ఉన్నాడు. అనారోగ్యం వల్ల ఎన్నోసార్లు ఆస్పత్రిబారిన పడ్డాడు వినోద్. హృదయ సంబంధిత వ్యాధులతో పాటు డిప్రెషన్ తోనూ అతడు బాధపడుతున్నాడు. త్వరలోనే అతడు కోలుకోవాలని.. అవసరమైన సాయం అతడి అందాలని కోరుకుంటున్నా" అని చెప్పాడు.

# ఫైనల్‌లో సినిమా చూపిస్తా : నీరజ్ చోప్రా



**విశ్వంభర, స్పోర్ట్స్ :** టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించిన భారత అథ్లెట్ నీరజ్ చోప్రా పారిస్ ఒలింపిక్స్‌లోనూ దూసుకెళ్తున్నాడు. మంగళవారం జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో తొలి ప్రయత్నంలోనే ఈటను 89.34 మీటర్ల దూరం విసిరి ఫైనల్‌కు చేరాడు. ఈ క్రమంలో మీడియాతో నీరజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్ కోసం తన అత్యుత్తమ ప్రదర్శనను కాపాడుకున్నానని నీరజ్ చోప్రా తెలిపాడు. 'ఇది కేవలం క్వాలిఫికేషన్ రౌండ్. ఫైనల్‌లో పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. మంచి ప్రారంభం లభించింది. 84 మీటర్ల ఆటో మేటిక్ క్వాలిఫికేషన్ మార్కుతో అర్హత సాధించిన త్రోయ ర్లందరూ ఫైనల్‌లో నాకు పోటీగా ఉంటారు. నా బెస్ట్ ఇంకా నేనివ్వలేదు. ఫైనల్ కోసం నా అత్యుత్తమ ప్రదర్శనను సేవ్ చేస్తున్నా. నేను ఫైనల్‌కు సిద్ధంగా ఉన్నాను. నేను పారిస్‌లో ప్రాక్టీస్‌లో బాగా రాణించలేకపోయాను' 'కానీ క్వాలిఫి కేషన్ రౌండ్ ప్రారంభమైనప్పుడు మొదటి త్రోలో అర్హత సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. నా ఫిట్‌నెస్ ఇప్పుడు మెరుగ్గా ఉంది. నేను ఎప్పుడూ మొదటి త్రో నుంచి బాగా విసరడానికి ప్రయత్నిస్తాను. కానీ ప్రతిసారీ అలా జరగదు. మొదటి త్రోలో నేను విఫలమైతే, మిగిలిన త్రోలో నా అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి ప్రయత్నిస్తాను. ఈ ఏడాది ప్రారంభంలో తగిలిన గాయం బాధను అనుభవిస్తున్నా. అన్ని జాగ్రత్తలు తీసుకున్నాను' అని నీరజ్ క్వాలిఫికేషన్ రౌండ్ తర్వాత విలేకరులతో వ్యాఖ్యానించాడు. కాగా, 2022 జూన్‌లో స్వీడన్‌లో జరిగిన డైమండ్ లీగ్‌లో జావెలిన్‌ను 89.94 మీటర్ల దూరం విసిరాడు నీరజ్. ఇదే అతడి కెరీర్‌లో అత్యుత్తమ త్రో. ఆ తర్వాత పారిస్ లో మంగళవారం విసిరిన త్రోనే కెరీర్ సెకండ్ బెస్ట్. టోక్యో ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించినప్పుడు 87.58 మీటర్ల దూరం ఈటను విసిరాడు నీరజ్. ఆ రికార్డును పారిస్ ఒలింపిక్స్ క్వాలిఫై రౌండ్‌లోనే నీరజ్ సునాయా శంగా దాటేశాడు. ఆగస్టు 8న నీరజ్ ఫైనల్‌లో బరిలో దిగనున్నాడు. ఈసారి కూడా నీరజ్ పసిడి సాధిస్తాడన్న అంచనాలు భారీగా ఉన్నాయి. పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ 3 పతకాలు సాధించినప్పటికీ, పసిడి ఖాతా తెరవలేదు. దీంతో నీరజ్ పసిడిని సాధిస్తాడని యావత్ భారతీయులు ఆశిస్తున్నారు.

## సెమీఫైనల్‌కు చేరిన భారత రెజ్లర్



**విశ్వంభర, స్పోర్ట్స్ :** పారిస్ ఒలింపిక్స్‌లో భారత స్టార్ రెజ్లర్ అదిరే శుభారంభం చేసింది. బ్యాక్ టు బ్యాక్ విజయాలతో రెజ్లింగ్ (50కేజీల) ఈవెంట్ సెమీస్‌కు దూసుకెళ్లింది. తొలుత ప్రీ క్వార్టర్స్‌లో వరల్డ్ నెం.1 సుసాకీ (జపాన్)ను ఎదుర్కొన్న వినేశ్ అద్భుతంగా పోరాడింది. తొలుత 0-2తో వెనుకబడ్డా, తర్వాత పుంజుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్ సునాకీని 3-2తో ఓడించి క్వార్టర్స్‌కు అర్హత సాధించింది. నాలుగుసార్లు ప్రపంచ ఛాంపియన్ సుసాకీకి వినేశ్ ప్రీ క్వార్టర్స్‌లో షాకిచ్చింది. ఈ మ్యాచ్‌కు ముందు 82మ్యాచ్‌ల్లో సుసాకీకి ఓటమి లేదు. ఇంటర్నేషనల్ కెరీర్‌లో 10ఏళ్లుగా పరాజయంలేని సుసాకీకి వినేశ్ తొలిసారి ఓటమి రుచి చూపించింది. అలాగే సుసాకీని ఓడించిన తొలి భారత రెజ్లర్‌గా నిలిచింది. గంట వ్యవధిలోనే క్వార్టర్స్ ఆడిన వినేశ్ అందులోనూ అదరగొట్టింది. లివచ్ ఒక్సానా (ఉక్రెయిన్)పై 7-5 తేడాతో నెగ్గి ఒలింపిక్స్‌లో తొలిసారి సెమీస్‌కు దూసుకెళ్లింది. మంగళవారం రాత్రి జరిగనున్న సెమీస్‌లో యుస్నీలిస్ లోపెజ్ (క్యూబా)తో వినేశ్ తలపడనుంది.

## రోహిత్ శర్మను ఊరిస్తున్న రికార్డు



**విశ్వంభర, స్పోర్ట్స్ :** భారత కెప్టెన్ రోహిత్ శర్మ అంతర్జాతీయ వన్డేల్లో మరో రికార్డుకు చేరువయ్యారు. మరో రెండు సిక్సులు కొడితే వన్డేల్లో అత్యధిక సిక్సులు కొట్టిన రెండో ఆటగాడిగా నిలుస్తారు. ప్రస్తుతం 331 సిక్సులతో క్రిస్ గేల్ రెండోస్థానంలో ఉండగా రోహిత్ ఖాతాలో 330 సిక్సులున్నాయి. రేపు కొలంబోలో జరిగే మూడో వన్డేలో రోహిత్ ఈ రికార్డును సొంతం చేసుకునే అవకాశం ఉంది. ఈ జాబితాలో 351 సిక్సులతో షాహిద్ అఫ్రిది అగ్రస్థానంలో ఉన్నారు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో చివరి వన్డేకు సిద్ధమైంది భారత జట్టు. బుధవారం కొలంబో వేదికగా చివరిదైన మూడో వన్డే ఆడనుంది. ఈ సిరీస్‌లోని తొలి వన్డే టై అయిన విషయం తెలిసిందే. అలాగే రెండో వన్డేలో శ్రీలంక అద్భుత విజయం సాధించి.. సిరీస్‌లో 0-1తో ముందంజలో ఉంది. చివరి వన్డే కూడా గెలిస్తే శ్రీలంక 0-2తో సిరీస్ కైవసం చేసుకుంటుంది. అయితే.. లంకకు ఆ అవకాశం ఇవ్వకుండా.. ఎలాగైన మూడో వన్డేలో గెలవాలని టీమిండియా పట్టుదలతో ఉంది. గెలవాల్సిన తొలి టై కావడం, రెండో వన్డేలో బ్యాటింగ్ వైఫల్యంతో ఓటమిపాలు కావడంతో రోహిత్ సేన ప్రతీకార వాంఛతో రగిలిపోతుంది. మూడో వన్డేలో గెలిచేందుకు పటిష్టమైన ప్లేయింగ్ ఎలెవన్‌తో బరిలోకి దిగనుంది.




## 11 వరకు అమెజాన్ గ్రేట్ ఫ్రీడం ఫెస్టివల్

**విశ్వంభర, బిజినెస్ :** ప్రస్తుతం అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ 2024 సేల్ ప్రారంభమైంది. భారత మార్కెట్లో వినియోగదారులందరికీ సేల్ అందుబాటులో ఉంది. ఈ సేల్ సమయంలో గృహోపకరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తుల నుంచి భారీ అప్లియన్సెస్, వ్యక్తిగత గాడ్జెట్‌ల వరకు అనేక రకాల వస్తువులపై భారీ తగ్గింపు ధరలకు అందిస్తోంది. ఈ సేల్ సందర్భంగా అత్యంత ప్రజాదరణ పొందిన కేటగిరీలో స్మార్ట్‌ఫోన్‌లు, ప్రముఖ బ్రాండ్‌ల నుంచి హ్యాండ్‌సెట్‌లను అమెజాన్ సేల్ సమయంలో తక్కువ ధరలకు కొనుగోలు చేయవచ్చు. అమెజాన్ గ్రేట్ ఫ్రీడం ఫెస్టివల్‌ను ఆగస్టు 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఈ సేల్‌లో డిస్కౌంట్‌తో పాటు అదనంగా బ్యాంకు, కూపన్ ఆఫర్లతో స్మార్ట్ ఫోన్ల ధరలను భారీగా తగ్గించినట్లు పేర్కొంది. ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు యూజర్లు, ఎస్‌బిఐ ఖాతాదారులు ఇఎంఐ పేమెంట్స్ ద్వారా స్మార్ట్‌ఫోన్ బుక్ చేసుకుంటే 10 శాతం డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. అమెజాన్ ఫ్రెష్‌లో నిత్యావసర సరుకులపై 50 శాతం వరకు తగ్గింపును పొందవచ్చని పేర్కొంది.

# ఈపీఎఫ్ఓలో వ్యక్తిగత వివరాలు మార్చుకునే అవకాశం




**విశ్వంభర, బిజినెస్ :** ఈపీఎఫ్ఓ చందాదారులకు గుడ్ న్యూస్. యూజర్ల వ్యక్తిగత వివరాల్లో మార్పులు చేయడానికి, లావాదేవీలు నిర్వహించని పీఎఫ్ ఖాతాల పరిష్కారానికి సంబంధించిన విధివిధానాల్లో ఈపీఎఫ్ఓ పలు మార్పులు చేసింది. చందాదారుడు, తండ్రి, తల్లి, భార్య పేర్లలో తప్పులు ఉంటే జాయింట్ డిక్లరేషన్ల ద్వారా సవరణ చేసేందుకు అవకాశం ఇచ్చింది. పేరులో రెండు అక్షరాలకు మించి సవరణ చేయాల్సి ఉంటే గతంలో పెద్ద మార్పుగా ఈఫీఎఫ్ఓ పరిగణించేది. ఇప్పుడు ఆ పరిమితిని 3 అక్షరాలకు తగ్గించింది. స్పెల్లింగ్ పరంగా చేయాల్సిన మార్పులకు, పూర్తి పేరు నమోదు చేసుకునేందుకు అక్షరాల పరిమితిని తొలగించింది. చేయాల్సిన మార్పులు మూడక్షరాలకు తక్కువగా ఉన్నా, పెళ్లి తర్వాత భార్య ఇంటి పేరు మార్చాల్సి ఉన్నా వాటిని చిన్న సవరణలుగానే భావిస్తుంది.

### ఈ-కేవైసీ బయోమెట్రిక్ ధ్రువీకరణ తప్పనిసరి

కొన్నేళ్లుగా లావాదేవీలు లేని పీఎఫ్ ఖాతాల్లో నుంచి నగదు విత్‌డ్రాలో ఇబ్బందులతో పాటు, మోసాల నివారణకు ఈ-కేవైసీ బయోమెట్రిక్ ధ్రువీకరణను ఈపీఎఫ్ఓ తప్పనిసరి చేసింది. అలాగే ట్రాన్సాక్షన్స్ లేని పీఎఫ్ అకౌంట్లలో ఎక్కువ వాటికి యూనివర్సల్ అకౌంట్ నంబరు (యూఏఎన్) లేదు. ఈ తరహా కేసుల్లో ఖాతాదారులు సంబంధిత కార్యాలయాలకు వెళ్లి లేదా ఈపీఎఫ్ఐజీఎంఎస్ పోర్టల్ ద్వారా అపాయింట్‌మెంట్ తీసుకుని బయోమెట్రిక్ వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది. వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలతో ఉన్నవారు పోర్టల్ ద్వారా అపాయింట్‌మెంట్ తీసుకుంటే చాలు, వారి ఇంటి వద్దకే వెళ్లి పీఎఫ్ సిబ్బందికి యూఏఎన్‌ను ఇస్తారు. కేవైసీ పూర్తి చేసి నగదు క్లెయిమ్ చేసుకోవచ్చు. పీఎఫ్ చందాదారుడి ఖాతాలో నగదు నిల్వ రూ.1లక్ష కన్నా తక్కువగా ఉంటే సంబంధిత అకౌంట్స్ అధికారి(ఏవో), రూ.1లక్ష కన్నా ఎక్కువగా ఉంటే సహాయ పీఎఫ్ కమిషనర్ (ఏపీఎఫ్‌సీ) లేదా ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ (ఆర్‌పీఎఫ్‌సీ) వాటిపై నిర్ణయం తీసుకుం టారు. పనిచేసిన కంపెనీ మూతపడిన సందర్భాల్లో యూఏఎన్ లేనివారు పీఎఫ్ కార్యాలయాల్లో దాన్ని తీసుకోవచ్చు. చందాదారుడు చనిపోయినపుడు ఫారం-2లో పేర్కొన్న నామినీ పేరిట ఈ-కేవైసీ చేసి నగదు క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశమిచ్చింది. నామినీ పేరును పేర్కొనకుంటే చట్టబద్ధమైన వారసులు ఈపీఎఫ్‌ను క్లెయిమ్ చేసుకోవచ్చు.

# డబుల్ ఇస్మార్ట్.. డబుల్ బ్లాక్ బస్టర్

## కావ్య థాపర్



**విశ్వంభర, సినిమా:** టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని, పూరీజగన్నాథ్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రం డబుల్ ఇస్మార్ట్. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ఇందులో భాగంగా కావ్యథాపర్ మీడియాతో చిట్ చాట్ సెషన్‌లో డబుల్ ఇస్మార్ట్ విశేషాలు షేర్ చేసుకుంది.

**డబుల్ ఇస్మార్ట్‌లో అవకాశం ఎలా వచ్చింది..?**

పూరి సర్, ఛార్మి గారికి నా ఆడిషన్ నచ్చింది. అయితే ఆ సమయంలో ఓ చిన్న యాక్సిడెంట్ కారణంగా కాస్త వెయిట్ పెరిగాను. రెండు నెలలు హార్డ్ వర్క్ చేసి వెయిట్ తగ్గాను. పూరి గారు క్రియేట్ చేసిన క్యారెక్టర్ కి ఫిట్ అయ్యాను. ఇంత అద్భుతమైన కాంబినేషన్ ఉన్న సినిమాలో వర్క్ చేయడం చాలా లక్కీగా ఫీలవుతున్నాను. రామ్ గారు, సంజయ్ దత్ లాంటి బిగ్ స్టార్స్ ఉన్న సినిమాలో నేనూ పార్ట్ కావడం చాలా హ్యాపీగా వుంది.

**రామ్‌తో పనిచేయడంపై..**

అదొక బెస్ట్ ఎక్స్‌పీరియన్స్. చాలా ఎనర్జీ, పవర్ కావాల్సిన సాంగ్ లో సిక్ అవ్వడంతో చాలా అప్సెట్ అయ్యాను. అయినా సెట్ లోకి వచ్చాను. అయితే ఛార్మి గారు నన్ను చూసి ఇమ్మీడియట్ గా హాస్పిటల్ కి తీసుకెళ్ళారు. చాలా కేర్ తీసుకున్నారు. మూడు రోజుల తర్వాత డబుల్ ఎనర్జీతో డిస్చార్జ్ అయ్యాను. నా బెస్ట్ డ్యాన్స్ ఇచ్చాను. రామ్ గారు చాలా ప్యాషనేట్ యాక్టర్, చాలా హార్డ్ వర్క్ చేస్తారు. హైలీ ఎనర్జిటిక్ గా ఉంటారు. తను అమేజింగ్ పర్సన్. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. మా కెమిస్ట్రీ చాలా బాగా వచ్చింది.

**ఇందులో మీ పాత్ర ఎలా వుండబోతోంది?**

ఇందులో నా క్యారెక్టర్ చాలా బోల్డ్ అండ్ స్ట్రాంగ్ గా ఉంటుంది. ఏదైనా సొంతంగా నేర్చుకునే అమ్మాయి. తను చాలా స్మార్ట్, అదే సమయంలో తనలో ఇన్నోసెన్స్ కూడా ఉంటుంది. ఇందులో నాకు ఫైట్ సీన్స్ కూడా ఉన్నాయి. ఈ క్యారెక్టర్ చేస్తున్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను.

**పూరీ, ఛార్మీ నుంచి ఏం నేర్చుకున్నారు..?**

ఓర్పుగా ఉండటంతో పాటు చాలా విషయాలు ఆయన నుంచి నేర్చుకున్నాను. ఆయన విజన్ చాలా క్లియర్ గా ఉంటుంది. సెట్ లో చాలా కూల్ గా ఉంటారు. ఆయనలో మంచి ఫిలాసఫర్ కూడా ఉన్నారు. ఛార్మి మేడమ్ బాస్ లేడీ. నన్ను చాలా కేరింగ్ గా చూసుకున్నారు. తను పవర్ హౌస్. చాలా ఫ్రెండ్లీ గా ఉంటారు.

**డబుల్ ఇస్మార్ట్ ఎలా ఉండబోతుంది?**

డబుల్ ఇస్మార్ట్ డబుల్ బ్లాక్ బస్టర్ లా ఉంది. ఇస్మార్ట్ శంకర్ కి దీనికి పోలిక లేదు. కంప్లీట్ డిఫరెంట్ ఫిల్మ్. చాలా ఎంజాయ్ చేశాను. ఆగస్టు 15 కోసం ఎదురుచూస్తున్నాను.

**డబుల్ ఇస్మార్ట్ లో మీ ఫేవరేట్ సాంగ్?**

మార్ ముంత ఛోడ్ చింతా, స్టెప్పా మార్ సాంగ్స్ నా ఫేవరేట్. అవి నా మైండ్ నుంచి పోవడం లేదు. మణిశర్మ గారు లెజండరీ కంపోజర్. ఆయన సాంగ్స్ కి డ్యాన్స్ చేయడం లక్కీగా భావిస్తున్నాను.

**డబుల్ ఇస్మార్ట్ హిందీలో కూడా రిలీజ్ అవుతుంది కదా.. ఎలా అనిపిస్తుంది?**


డబుల్ ఇస్మార్ట్ స్ట్రైట్ గా హిందీలో రిలీజ్ కావడం చాలా ఎక్సైటింగ్ గా ఉంది. ఇది నాకు చాలా స్పెషల్ మూవీ. డబుల్ ఇస్మార్ట్ హీరోయిన్ గా ఇదొక బ్లెస్సింగ్ లా భావిస్తున్నాను.

**ముమ్మందు ఎలాంటి క్యారెక్టర్స్ చేయాలని ఉంది?**

నాకు యాక్షన్ రోల్స్ చేయాలని ఉంది. యాక్షన్ చేయడం అంటే చాలా ఇష్టం. అలాగే అడ్వెంచరస్ మూవీ చేయాలని ఉంది.

మీ నెక్స్ట్ ప్రాజెక్టులు ఏమిటి..?

గోపీచంద్ సార్‌తో విశ్వం సినిమా చేస్తున్నా. పలు సినిమాలు కూడా లైన్‌లో ఉన్నాయి.





# పవన్ అభిమానులకు శుభవార్త

**విశ్వంభర, సినిమా :** పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమా ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా? అని ఫ్యాన్స్ ఎదురుచూస్తుంటారు. లేకపోతే సినిమా నుంచి టీజర్, ట్రైలర్, అప్డేట్ ఏది వచ్చినా పండగ చేసుకుంటారు. అయితే యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో పవర్ స్టార్ హీరోగా 'OG' (ఒరిజినల్ గ్యాంగ్ స్టర్) మూవీ తెరకెక్కుతోంది. ఈ సినిమా నుంచి పవన్ పుట్టినరోజున ఓ క్రేజీ అప్డేట్ రానున్నట్లు తెలుస్తోంది.

పవన్ కల్యాణ్ పుట్టిన రోజు ఆయన ఫ్యాన్స్ ఓ పండగలా జరుపుకుంటారు. కేకులు కట్ చేయడం, రక్తదానం, అన్నదానం చేస్తుంటారు. అలాగే నిరుపేదలకు వస్త్రదానం కూడా చేస్తారు. అయితే ఆయన పుట్టిన రోజున సినిమా నుంచి ఏదైనా అప్డేట్ ను కోరుకుంటారు. గతేడాది పవన్ పుట్టినరోజు( సెప్టెంబరు 2)న 'OG' నుంచి 'హంగ్రీ చీతా' అంటూ ఓ గ్లింప్స్ ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ గ్లింప్స్ ఫ్యాన్స్‌కు పునకాలు తెప్పించింది. ఆ తర్వాత పవన్ రాజకీయాల్లో బిజీ కావడం వల్ల షూటింగ్‌కు బ్రేక్ పడి




సినిమా నుంచి అప్డేట్స్ రాలేదు. అలాగే ఇంకా సినిమా షూటింగ్ పూర్తి కాకపోవడం వల్ల వచ్చే ఏడాది ప్రారంభంలో మూవీ విడుదలయ్యే అవకాశం ఉంది.

**పవర్ ప్యాక్ వీడియో**

ఈ నేపథ్యంలో పవన్ బర్త్ డేకి డైరెక్టర్ సుజీత్ ఓ పవర్ ప్యాక్ వీడియోను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ వీడియోను తీర్చిదిద్దే పనిలో సుజీత్ ఉన్నట్లు సమాచారం. ఈ వీడియోను పవర్ స్టార్ అభిమానులను నచ్చుతుందని, పూనకాలు తెప్పిస్తుందని అంచనా వేస్తున్నారు. దీంతో ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ఇప్పటి నుంచే కామెంట్లు చేస్తున్నారు. పవర్ స్టార్ బర్త్ స్పెషల్ అని, అది అదిరిపోతుందని కామెంట్లు పెడుతున్నారు.

ఇక 'ఓజీ' సినిమా విషయానికి వస్తే ముంబయి బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతోంది. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ గ్యాంగ్ స్టర్‌గా కనిపించనున్నారు. పవన్ సరసన కోలీవుడ్ నటి ప్రియాంక అరుల్ మోహన్ నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హష్మి ఈ సినిమాలో విలన్ రోల్‌లో కనిపించనున్నారు. వీరితో పాటు అర్జున్ దాస్, వెంకట్, శ్రియారెడ్డి, సీనియర్ నటుడు వెంకట్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ వచ్చే ఏడాది ప్రారంభంలో విడుదలయ్యే అవకాశం ఉంది.

# బాలీవుడ్ రికార్డును తుడిచిపెట్టిన కల్కి 2898 ఏడీ

**విశ్వంభర, సినిమా:** యువ దర్శకుడు నాగ్ అశ్విన్, ప్రభాస్ కాంబోలో వచ్చిన పౌరాణిక సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' కలెక్షన్ల సునామీ కొనసాగుతోంది. వసూళ్ల పరంగా బాక్సాఫీస్ బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తోంది. ఈ మూవీ ఇప్పటికే ఈ ఏడాదిలో అతిపెద్ద హిట్‌గా నిలిచింది కూడా. అలాగే ఉత్తర అమెరికాలో అత్యధిక వసూళ్లు రాబట్టిన విదేశీ చిత్రంగాను మారింది. ఇప్పుడు భారతదేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన నాలుగో చిత్రంగాను అవతరించింది. ఇప్పటివరకు ఈ స్థానంలో ఉన్న షారుఖ్ ఖాన్ 'జవాన్' చిత్రాన్ని వెనక్కి నెట్టేసింది. ఇక భారతీయ సినిమా చరిత్రలో అత్యధిక వసూల్లు కొల్లగొట్టిన 'బాహుబలి2', 'కేజీఎఫ్2', 'ఆర్ఆర్ఆర్' తర్వాత నాలుగో స్థానంలో 'కల్కి..' ఉంది. అంతకుముందు ఈ స్థానంలో ఉన్న



'జవాన్' మూవీ రూ. 640.25 కోట్లు వసూలు చేయగా.. కల్కి ఇప్పటివరకు రూ. 640.30 కోట్లు రాబట్టింది. ఇవాళ ఉదయం, మధ్యాహ్నం షోల నుండి రూ. 15 లక్షలు వసూలు చేయడంతో ఈ చిత్రం కలెక్షన్లు రూ. 640.30 కోట్లకు చేరాయి. దీంతో భారతీయ సినిమాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన నాలుగో చిత్రంగా రికార్డుకెక్కింది. కాగా, ఈ సినిమా కొద్ది రోజుల క్రితం ప్రపంచవ్యాప్తంగా రూ.1100 కోట్ల మార్క్‌ను దాటిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సినిమా అభిమానుల కోసం మేకర్స్ ప్రత్యేక ఆఫర్‌ను కూడా ప్రకటించారు. ఈ నెల 2 నుండి 9 వరకు కేవలం 100 రూపాయలకే టిక్కెట్‌లను విక్రయించనున్నట్లు తెలిపారు.

# ఇండస్ట్రీ ఎవడబ్బ సొత్తు కాదు..

**నాగబాబు సంచలన వ్యాఖ్యలు**

**విశ్వంభర, సినిమా :** మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'కమిటీ కుర్రోళ్ళు'. 11 మంది కొత్త నటులతో తెరకెక్కిన ఈ చిత్రానికి యాదు వంశీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 9 న రిలీజ్ కానున్న ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను మేకర్స్ తాజాగా నిర్వహించారు. ఈ ఈవెంట్ కి వచ్చిన నాగబాబు మెగా ఫ్యామిలీ



విభేదాలపై, సినీ ఇండస్ట్రీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..” 'వీళ్లు తప్ప ఇంకెవరూ ఉండరు' అంటూ మెగా ఫ్యామిలీపై కొందరు అనవసరంగా నోరు పారేసుకుంటుంటారు. మాకు అలాంటి ఫీలింగ్ లేదు. చిత్ర పరిశ్రమ మా తాత, నాన్నల సామ్రాజ్యం కాదు. అలాగే అక్కినేని, నందమూరి తదితర కుటుంబాలకే పరిమితం కాదు. మనందరిదీ. అడివి శేష్‌లాంటి ఎందరో వ్యక్తులు సినీ నేపథ్యం లేని వారే. ప్రతిభతో ఎదిగారు. మిటీ కుర్రోళ్లు'లో నటించిన వారు ఏ స్థాయికైనా చేరుకోవచ్చు. ఎవరూ ఊహించలేం” అని అన్నారు. కమర్షియల్ సినిమా కాకుండా కథ బలమున్న చిత్రాలు చేయాలని వర్ధమాన నటులకు సూచించారు. దీంతో నాగబాబు చేసిన ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# సింపుల్ టిప్స్‌తో చర్మ సమస్యలకు చెక్

**విశ్వంభర, ఫీచర్ :** వర్షాకాలంలో తేమ అధికంగా ఉంటుంది. ఇది చర్మం జిడ్డుగా మారడానికి కారణమవుతుంది. ఫలితంగా చర్మంపై రంధ్రాలు, మొటిమలు వంటి సమస్యలు తలెత్తుతాయి. వీటితో పాటు వర్షాకాలంలో చాలా మంది ఎదుర్కొనే సమస్యలున్నాయి.

**శరీర దుర్వాసన**


రుతుపవనాల సమయంలో చెమట మీ అండర్ ఆర్మ్స్, ఇతర శరీర భాగాల్లోనూ దుర్వాసన వచ్చేలా చేస్తుంది. డియోడెంట్లను వాడితే అలర్జీ, దద్దుర్లుకు దారితీస్తుంది. అందుకే ఈ సీజన్లో చెమట ఎక్కువగా పట్టే వాళ్లు సహజమైన ఉత్పత్తులను వాడాలి. అలాగే కాటన్ దుస్తులు, స్వెట్ ప్యాడ్స్ వాడితే దుర్వాసన నుంచి దూరంగా ఉండచ్చు.

**దద్దుర్లు**

మిలేరియాగా పిలవబడే చెమట దద్దుర్లు ఎర్రటి రంగులో ఏర్పడయతాయి. ముఖ్యంగా లోఫీవర్ తో బాధపడుతున్న వ్యక్తుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. చల్లటి ప్రదేశంలో ఉన్నప్పుడు చెమట గ్రంథుల్లో ఏదో అడ్డుపడటం వల్ల ఈ దద్దుర్లు ఏర్పడతాయి.

**ఫంగల్ స్కిన్ ఇన్ఫెక్షన్లు**

వర్షాకాలంలో శిలీంధ్రాలు వేడి, తేమతో కూడి ఉంటాయి. అందుకే ఈ సీజన్లో రింగ్ వార్మ్(తామర) వంటి అంటువ్యాధులు ఎక్కువగా



కనిపిస్తాయి. కాలి వేళ్ల మధ్య, రహస్య భాగాలు వంటి శరీర మడతల్లో ఈ ఇన్ఫెక్షన్లు కనిపిస్తాయి. ముఖ్యంగా షుగర్ ఉన్నవారిలో ఇవి త్వరగా వ్యాపిస్తాయి.

**తామర**

అధిక తేమతో పాటు చెమటతో చర్మం పొడిబారుతుంది. ఇది దురద, తామర వంటి దద్దుర్లకు దారితీస్తుంది.

**వర్షాకాలంలో చర్మాన్ని కాపాడుకోవడం ఎలా?**

1) అన్ని రకాల స్కిన్ వాళ్లు తప్పకుండా ఎక్స్‌ఫోలియేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అంటే చర్మంరపై పేరుకుపోయిన మురికి, మృతకణాలను తొలగించుకోవాలి. 2) వర్షాకాలంలోనూ సన్ స్క్రీన్ లోషన్‌ను ఉపయోగించాలి. 3) మీరు వేసుకునే మేకప్ చాలా సున్నితమైనది అయి ఉండాలి. 4) రాత్రి పడుకునే ముందు మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోకూడదు. 5) జిడ్డు చర్మం ఉన్నావారు తప్పకుండా ఈ సీజన్లో రోజుకు రెండు సార్లు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. 6) పొడి చర్మం గలవారు ముఖం శుభ్రం చేసుకున్నాక మాయిశ్చరైజర్ అప్లై చేసుకోవడం మర్చిపోవద్దు. 7) చర్మం దురద సమస్య ఉన్నవారు వర్షంలో తడిచి వచ్చిన తర్వాత శుభ్రంగా స్నానం చేశాక సహజమైన ఉత్పత్తులను చర్మానికి రాసుకోవాలి. వీలైనంత వరకూ ఈ సీజన్లో మేకప్‌కు దూరంగా ఉండాలి.

# కిడ్నీ ఫెయిల్యూర్ ముందు వచ్చే సింటమ్స్

**విశ్వంభర, ఫీచర్ :** శరీరంలోని ఈ చిన్న చిన్న సంకేతాలు మీ మూత్రపిండాలు ఫెయిల్ అవుతున్నాయని ముందే శరీరంలో ఈ లక్షణాలు కనిపిస్తాయి. నిర్లక్ష్యం చేస్తే అంతే సంగతులు అంటున్నారు వైద్య నిపుణులు. శరీరంలో గుండె తర్వాత అత్యంత కీలకంగా పనిచేసే అవయవాలలో కిడ్నీలు ఒకటి. మూత్రపిండాలు మన బాడీలో వ్యర్థాలను తొలగిస్తాయి. అయితే ప్రస్తుతం మనిషి జీవనశైలి మార్పులు, ఆహారపు అలవాట్లు వల్ల అవి త్వరగా పాడైపోతున్నాయి. ఒకసారి కిడ్నీలు దెబ్బతింటే.. డయాలిసిస్, కిడ్నీ మార్పిడి తప్ప మరో మార్గం లేదు. ఒకసారి కిడ్నీలు దెబ్బతింటే తిరిగి మామూలు స్థాయికి రావటం అసాధ్యమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే కిడ్నీ వ్యాధులను తొలిదశలో గుర్తిస్తే త్వరగా దెబ్బతినకుండా, జబ్బు ముదరకుండా చూసుకోవచ్చని అంటున్నారు వైద్యులు. కిడ్నీ వ్యాధుల లక్షణాలు ఎలా ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం. శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటని పశ్చిమ బెంగల్ కు చెందిన అనుభవజ్ఞుడైన వైద్యుడు సుప్రతిమ్ దత్తా తెలిపారు. కాబట్టి మూత్రపిండాలు క్రియారహితంగా ఉంటే, ప్రాణ ప్రమాదం పెరుగుతుంది. మూత్రపిండాలు దెబ్బతిన్నప్పుడు, మొదట కాళ్ళలో అనేక లక్షణాలు కనిపిస్తాయి. కిడ్నీలు సక్రమంగా పనిచేయకపోతే మన శరీరంలో క్యాల్షియం, ఫాస్ఫేట్ వంటి ఖనిజాల సమతుల్యత దెబ్బతింటుంది. దీనివల్ల చర్మం పొడి బారటం, దురద, చిరాకు వంటి సమస్యలు తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు. కిడ్నీలు ఆరోగ్యంగా లేకపోతే శరీరంలోని వ్యర్థాలు బయటకుపోవు. దీనివల్ల మన బాడీలో ముఖ్యంగా కాళ్లు, మడమలు, పాదాలు, కళ్ల చుట్టూ వాపు వస్తుంది. అలాగే పాదాలు, కళ్లు ఉబ్బడం మొదలవుతాయంట. మూత్రపిండాల సమస్య ఉంటే నడకలో కూడా సమస్య ఉంటుంది. నెమ్మదిగా కాళ్ళు ఉబ్బడం మొదలెట్టాయి. ఫలితంగా, మీ పాదాలను నేలపై ఉంచడం కష్టమవుతుంది. పాదాల నొప్పి కూడా చాలా భిన్నంగా ప్రారంభమవుతుంది. కిడ్నీలు దెబ్బతింటే.. మూత్ర విసర్జనలోనూ మార్పులు కనిపించొచ్చు. దీనివల్ల నైట్ టైమ్‌లో అధికంగా మూత్రం రావడం, మూత్రం ఉత్పత్తి తగ్గటం, మూత్రంలో రక్తం పడటం, నురగ కనిపించటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

రిపోర్టర్స్ కావలెను V3 NEWS లక్ష్యం సమాజహితం
తెలుగు దినపత్రిక విశ్వంభర అక్షరం సాక్షిగా...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com